నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 19, మే 2023 | 16 పేజీలు





# సాంకేతిక సమస్యలతో దరఖాస్తులు చేయని అభ్యర్థులు

- గడువు పొడిగించాలని డిమాండ్
- ఉద్యోగ అవకాశాలు చేజారుతున్నాయని ఆవేదన

**నడిగూడెం, ప్రభాతవార్త :** తల్లిదండ్రులు తమ పిల్లలు ప్రయోజకులు కావాలని ఎంతో కష్టపడి చదువును చెప్పించారు. చదువే పనిగా పెట్టు కొని నిరంతరం శ్రమించి డిగ్రీలు సంపాదించుకున్నారు. ఉద్యోగాలు పొంది జీవితంలో స్థిరపడాలని తల్లిదండ్రుల కోరికలు నెరవేర్చాలని, అనుకున్న లక్ష్యాలు సాధించుకోవాలనే ఉద్ధేశ్యంతో ఎన్నో వ్యయప్రయాసలకులోనై చదువుకునా న్నరు. కోచింగ్‌లకు సైతం వెళ్లి పోటీ పరీక్షలకు సిద్ధమయ్యారు. నిరంతర సాధనతో అనుకున్న లక్ష్యం సాధించవ చ్చనే ఒకే ఒక నమ్మకంతో పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు. చదువుకున్న చదువుకు సార్ధకత చేకూరాలంటే ఉద్యోగాన్ని సంపాదించి నేర్చుకున్న విజ్ఞానాన్ని పది మందికి పంచాలనుకున్నారు. భావి భారత పౌరులను తయారు చేయాలనుకున్నారు. దేశానికి విజ్ఞానవంతులను అందించి దేశాభివృద్ధిలో వారిని భాగస్వాములు చేయాలనే మంచి సంకల్పంతో

2లో...




- శాఖల మధ్య సమన్వయలోపమే కారణమా...?
- గరిడేపల్లి, నేరేడుచర్లలో నెలరోజులుగా హైవే పై కనిపించని వెలుగులు

# మూనాళ్ల ముచ్చటగా సెంట్రల్ లైటింగ్



**గరిడేపల్లి, ప్రభాతవార్త :** మిర్యాలగూడ-కోదాడు ప్రధాన రహదారిపై ఏర్పాటుచేసిన సెంట్రల్‌లైటింగ్ గరిడేపల్లి, నేరేడుచర్ల పట్టణాల్లో మూన్నాళ్ల ముచ్చటగా మారింది. గత రెండు సంవత్సరా లుగా నిర్మించిన ఈ హైవే పూర్తియ్యింది. పూర్తియిన వెంటనే సెంట్రల్ లైటింగ్‌ను హైవేపై ఉన్న అన్ని గ్రామాలు, పట్టణాల్లో ఏర్పాటు చేశారు. ఈలైటింగ్ నిర్వ హణ బాధ్యతలు నాలుగుసంత్సరాల పాటు సదరు కాంట్రాక్టర్ నిర్వహించాల్సివుంటుంది. కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన ఈరహదారిలో గ్రామాల, పట్టణాలలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశారు. ఏర్పాటు చేసిన మొదట్లో కొన్ని రోజులు బాగానే వెలిగాయి. ఈసెంట్రల్ లైటింగ్ ఏర్పాటువల్ల రాత్రి సమయంలో సైతం పగటిపూట ఉన్నట్లే వెలుతురు ఉండటంతో

వివరాలు 2 లో..

# భగ్గుమంటున్న భానుడు

తల్లడిల్లుతున్న జనం
వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి
డాక్టర్ కీసర అశ్రిత

**నూతనకల్ 18 ప్రభాతవార్త :** రెండు సంవత్సరాల కింద చవి చూసిన ఎండలు ఈ సంవత్సరం ఇంకా విపరీతంగా మండిపోతున్నాయి. భూమి నిప్పు కుంపటిలాగా మండుతుంది. ఈ నెల రెండో వారంలో అడుగుపెట్టిగానే 45 డిగ్రీలు దాటుతుందంటే ఎండ తీవ్రత ఎంత ఎక్కువగా ఉందో అర్ధమవుతుంది. మండుతున్న ఎండలకు పైన ఆకాశం కింద భూమి భగభగ మండిపోతుంది. ఉదయం 8 గంటలు దాటితే ఇంట్లో నుంచి బయటకు వెళ్లాలంటే ప్రజలు భయపడుతున్నారు. రోహిణి కార్తె రాకముందే ఇంత ఎండలు ఉంటే మరి రోహిణి కార్తిలో ఇంకెలా ఎండలు ఉంటాయని ప్రజలు ఆందోళన



2లో...

## యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్

# అంతర్‌రాష్ట్ర డ్రగ్ ప్లెడర్ అరెస్టు



- రూ.7.92లక్షల విలువ గల డ్రగ్స్ స్వాధీనం
- గోవా మీదుగా హైద్రాబాద్ యాదాద్రి జిల్లాలో డ్రగ్స్ సరఫరా
- ఇంజనీరింగ్ విద్యార్థులు, అమాయక ప్రజలు టార్గెట్

**భువనగిరి, ప్రభాతవార్త :** మాదకద్రవ్యాలను సరఫరా చేయడానికి హైద్రాబాద్ నగరానికి వచ్చిన అంతర్‌రాష్ట్ర డ్రగ్స్ ప్లేడర్‌ను చౌటుప్పల్ పోలీసులు అరెస్టు చేసినట్లు డీసీపీ రాజేష్‌చంద్ర తెలిపారు. భువనగిరి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. గోవాకు చెందిన నిందుతుడు డ్రగ్స్ ముఠా నాయకుడు ప్లెడర్ నయానా లహరి హైద్రాబాద్ యాదాద్రి జిల్లాలో ఇతర ప్రాంతాలలోని వినియోగదారులకు స్వయంగా డ్రగ్స్ సరఫరా చేయడానికి వచ్చినట్లుగా పోలీసులు విచారణలో

2లో...

# సాంకేతిక సమస్యలతో దరఖాస్తులు చేయని అభ్యర్థులు

మొదటి పేజీ తరువాయి

ఆశయాలతో ఉన్న నిరుద్యోగ అభ ్యర్థులకు నిరాశే ఎదురైంది. సాంకేతిక సమస్యలు ఏర్పడంతో అభ్యర్థు లు ఉద్యోగాలకు దరఖాస్తులు చేసుకోలేని పరిస్థితి నెలకొంది. దీంతో ఉద్యోగావకాశాలు కోల్పోతున్నామని పలువురు నిరుద్యోగ అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో సాంఘిక, గిరిజన, బిసి, మైనార్టీ, సంక్షేమ గురుకుల పాఠశాలలు, కళాశాలలు న్నాయి. సంక్షేమ గురుకుల సొసైటిల పరిధిలోని డిగ్రీ,జూనియర్ కళాశాలల్లో లెక్చరర్స్, లైబ్రేరియన్, ఫిజికల్ డైరెక్టర్ పోస్టులకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. మూడు, నాలుగు రోజులుగా సాంకేతిక సమస్యలు ఏర్పడటంతో దరఖాస్తులు చేసుకోలేకపోయామని పలువురు అభ్యర్థులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈనెల 17న గడువు ముగియడంతో ఏమీ చేయాలో అర్థంకాని పరిస్థితి నెలకొంది. ఉదో ్యగాలకు దరఖాస్తులు చేసుకోవాలంటే ముందుగా వన్‌టైం రిజిస్ట్రేషన్ (ఒటిఆర్) చేయాలి. అనంతరం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవలసిఉంటుంది. ఈనెల 17తో దరఖాస్తులు చేసే గడువు ముగిసింది. సర్వర్ సతాయించడంతో సమస్యలు ఏర్పడి దరఖాస్తులు చేసుకునే అవకాశం కోల్పోయినందున గడువు పొడిగించాలని అభ్యర్థులు కోరుతునా న్రు. తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్ బోర్డు(టిఆర్ఇఐఆర్‌బి) అధికారులను దరఖాస్తు గడువు పొడిగిం చాలని పలువురు అభ్యర్థులు విన్నవించినప్పటికీ ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో వేచి చూస్తు_న్నారు. మరో 10 రోజులపాటు గడువు పొడిగిస్తే తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటామని, కష్టపడి చదివినందుకు ఫలితం లభిస్తు ందని అభ్యర్థులు అంటున్నారు. గత మూడు, నాలుగు రోజులుగా సాంకేతిక సమస్యలతో అభ్యర్థులు ఇంటర్‌నెట్, మీసేవా సెంటర్ల చుట్టూ తిరిగారు. ఈలోపు పుణ్యకాలం కాస్తా అయిపోయింది. తప్పని పరిస్థితుల్లో బోర్డు అధికా రులకు విన్నవించారు. వన్‌టైం రిజిస్ట్రేషన్(ఒటిఆర్) చేసుకునే విషయంలో కూడా అభ్యర్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇప్పటికే వేల సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. ఇంకా దరఖాస్తులు చేసుకునే అభ్యర్థులు మిగిలి ఉన్నారు. ఈ నేపథ్యంలో టిఆర్ఇఐఆర్‌బి హెల్‌లైన్ కు గడువు పొడిగించాలని ఎంతో మంది అభ్యర్థు లు కాల్స్‌చేస్తున్నారు. ఇదిలా ఉండగా జనరల్ అభ్యర్థులు రూ.1200లు, రిజర్వేషన్ ఉన్న అభ్యర్థులు రూ.600లు ఫీజు చెల్లించి దరఖాస్తు లు చేసుకున్నారు. అర్హతల ప్రకారం కొందరు అభ్యర్థులు7 రకాల పోస్టలకు, మరికొందరు అభ్యర్థులు5 రకాల పోస్టులకు దరఖాస్తులు చేసుకున్నారు. ఒక్కొక్క పోస్టులకు జనరల్ అభ్యర్థులు రూ.1200లు, రిజర్వ్‌డ్ అభ్యర్థులు రూ.600లు దరఖాస్తు ఫీజు చెల్లించారు. ఫీజులు అధికంగా ఉన్నప్పటికీ అభ్యర్థులు వెనకాడకుండా దరఖాస్తులు చేసుకోవాల నుకుంటే సాంకేతిక సమస్యలు తమను ఇబ్బందులకు గురి చేశాయని వాపోతున్నారు. తమ భవిష్యత్ దృష్ట్యా దరఖాస్తు గడువును మరో 10 రోజులు పొడిగించాలని పలువురు అభ్యర్థులు బోర్డును కోరుతున్నారు.

# ప్రశాంతంగా టీఎస్ ఎడ్‌సెట్ ప్రవేశ పరీక్ష

## నల్గొండలో పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన అధికారులు




**నల్లగొండటౌన్, మే 18 ప్రభాతవార్త :** తెలంగాణ వ్యాప్తంగా రెండేళ్ల బిఈడి కోర్సులో ప్రవేశానికి నల్గొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన టిఎస్ ఎడ్‌సెట్-2023 ప్రవేశపరీక్ష ప్రశాంతంగా ముగిసింది.తొలుత మహాత్మాగాంధీ యూనివర్సిటీలో సమావేశమైన అధికారులు సెట్ నిర్వహణ ఏర్పాట్లను పరిశీలన చేసి ప్రశ్నాపత్రాల కోడ్‌లను విడుదల చేశారు.

అనంతరం నల్గొండలోని ఎస్పిఆర్ పాఠశాల ఆవరణలోని డిపిఎంఎస్ ఆన్లైన్ పరీక్ష కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి,

ఎంజియూ వైస్ ఛాన్సలర్ ,టీఎస్ ఎడ్ సెట్ చైర్మన్ ప్రొఫెసర్ సిహెచ్ గోపాల్‌రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ టి.కృష్ణారావు, ఓఎస్‌డి ప్రొఫెసర్ అల్వాల్ రవి, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ టీఎస్ ఎడ్సెట్‌కో కన్వీనర్, ఎన్‌సిటి ఈ మెంబర్ ప్రొఫెసర్ శంకర్ తనిఖీ చేసి పరిశీలన చేశారు.

మొత్తం 49 పరీక్షా కేంద్రాల్లో కంప్యూటర్ ఆధారిత పరీక్షను నిర్వహించారు. మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం ఆవరణలో టిసిఎస్ సహకారంతో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి అన్ని పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. తెలంగాణరాష్ట్రంతోపాటు

ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు విజయవాడ పట్టణాల్లో సైతం పరీక్ష కేంద్రాలను ఏర్పాటుచేశారు. మొత్తం 31725 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 27495 మంది అభ్యర్థులు, 86.7% హాజరయ్యారు, 4232 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు.మొత్తం మూడు విడతలుగా జరిగిన ప్రవేశ పరీక్షలో ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు జరిగిన పరీక్షలో 85%, రెండో విడత 12:30 నుండి 2:30 వరకు జరగగా 86%,మూడవ విడత నాలుగుగంటల నుండి 6 గంటలవరకు 88% హాజరు నమోదయింది.ప్రశ్నాపత్రాల కోడ్ విడుదల అనంతరం పరిశీలనకు వెళ్లిన ఆచార్య లింబాద్రి ఆన్లైన్ పరీక్ష విధానాన్ని వివరించారు.సాంకేతికతను ఉపయోగించి ఎటువంటి లోపాలు తలెత్తకుండా సమర్థవంతంగా, విద్యార్థులకు వ్యయ ప్రయాసలు లేకుండా నిర్వహించడం జరుగుతుందన్నారు.

కమాండ్ కంట్రోల్ విధానం ద్వారా ప్రతి పరీక్షా కేంద్రాన్ని ఉన్నచోటనే క్షుణ్ణంగా పరిశీలించే అవకాశం సైతం ఉందన్నారు. ఈసందర్భంగా ఎడ్ సెట్ చైర్మన్ ఆచార్య గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎడ్ సెట్ రాష్ట్ర స్థాయి ప్రవేశ పరీక్షను సవాలుగా స్వీకరించి ఎటువంటి పొరపాట్లు దొరలకుండా సమర్థవంతంగా నిర్వహించడంపట్ల

సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇక ముందు కూడా మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం మరిన్ని బాధ్యతలు తీసుకొని ముందుకు సాగుతుందని విశ్వాసాన్ని వ్యక్తంచేశారు.వారివెంట టీఎస్ ఎడ్‌సెట్ కోకన్వీనర్, ఆచార్య పి.శంకర్, ప్రత్యేక పరిశీలకులు, డివిఎం కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ వైస్ ప్రిన్సిపాల్ బొడ్డుపల్లి రామకృష్ణ,

డాక్టర్ గంపల మధుకర్, పరీక్షా కేంద్రం చీఫ్ సూపర్డెంట్ వి.రాఘవేంద్ర, మహాత్మా గాంధీ యూనివర్సిటీ. స్టూడెంట్ వెల్ఫేర్ ఆఫీసర్ పిఆర్ఓ డాక్టర్ లక్ష్మల్ల . మధు, ప్రోగ్రామర్లు శ్రీనివాస్ రెడ్డి, సిహెచ్ వెంకటాచారి, ప్రసాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయం, మహమ్మద్ ఇబ్రహీం, టీఎస్ ఎడ్ సెట్ అధికారులు ఉన్నారు.

# మూనాళ్ల ముచ్చటగా సెంట్రల్ లైటింగ్

మొదటి పేజీ తరవాయి

ప్రయాణికులకు, ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంది. గ్రామాలలో ఒక శివారు నుంచి మరో శివారు వరకు ఏ ర్పాటు చేయటంతో రాత్రి సమయంలో ఈరహదారి ఎంతో అందంగా కనిపిస్తుంది. కాని ఈ ఆనందం అంతా మూనాళ్ల ముచ్చటగా మారింది. ఇటివల వచ్చిన అకాల వర్షాల సమయం నుంచి సెంట్రల్ లైటింగ్ వెలుగులు కనుమరుగయ్యాయి. ఈలైటింగ్ కోసం ఏర్పాటుచేసిన టైమర్లు, ఎంసిబిలు కాలిపోవటంతో గరిడేపల్లి, నేరేడుచర్లలో రాత్రి సమయంలో లైట్లు వెలగటంలేదు. ఇప్పటికి రెండుసార్లు కాలిపోవటంతో సంబంధిత పరికరాలు తెచ్చి వేయటంతో లైట్లు వెలిగాయి. వారం రో జుల అనంతరం మళ్లి లైట్లు వెలగటం ఆగిపోయాయి. ఇలా వెలుగులు నిలిచిపోయి నెలరోజులు అవుతున్నా సంబంధిత కాంట్రాక్టర్ అలసత్వం చేస్తుండగా, అధికా ఉదాసీనతతో వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. ఈవిషయ ంపై శాఖల మధ్య సమన్వయలోపం కూడా కొంత కారణమవుతుంది. లైట్ల వెలుగులపై సంబధిత అధికారులు, నిర్వహణ సంస్థకు చెందిన ప్రతినిధులు గరిడేపల్లి,నేరేడుచర్లలో హై ఓల్టేజి సమస్య వల్ల తరుచు ఎంసిబిలు, టైమర్లు కాలిపోతున్నాయని తెలియచేస్తుండగా ట్రాన్స్‌కో అధికారులు మాత్రం అలాంటిదేమి లేదంటున్నారు. లైట్లు నిర్వహణలో ఓల్టేజి సమస్య తలెత్తకుండ ఓల్టేజి ప్రొటెక్టర్‌ను ఏర్పాటు చేసేం దుకు ప్రయత్నిస్తున్నట్లు హై వే పర్యవేక్షణ అధికారులు తెలిపారు. ఈవిషయంపై కోదాడు - మిర్యాలగూడ హై వే డిఇ బాలునాయక్ మాట్లాడుతు రెండురోజుల్లో లైట్లు వెలిగించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. హై ఓల్టేజి సమస్యను అదిగమించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. సెంట్రల్ లైట్ల నిర్వహణలో కొన్ని పరికరాలు చెన్నై, బెంగుళూర్‌లో దొరుకుతుండటంతో కొంత ఆలస్యమవుతున్న మాట వాస్తవమేనన్నారు. మున్నుందు ఎలాంటి లోపాలు తలెత్తకుండ సెంట్రల్ లైటింగ్ వెలుగులు ప్రజలకు అందించేవిధంగా తగిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# భగ్గుమంటున్న భానుడు

మొదటి పేజీ తరువాయి

చెందుతున్నారు. మధ్యాహ్నం సమయంలో రోడ్లన్ని నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఎంత పని ఉన్న సరే ఉదయం సాయంత్రం వేళలో చేసుకుంటున్నారే తప్ప మధ్యాహ్నం సమయంలో ఇంటి నుండి బయటకు రావాలంటేనే జనం జంకుతున్నారు. వ్యాపార సముదాయాలు కూడా మధ్యాహ్న సమయంలో మూత పడుతున్నాయి. వేసవి ఎండలకు సరైన గిరాకీ లేక వ్యాపారస్తులు వెలవెలబోతున్నారు.

**వడదెబ్బ తగలడానికి కారణాలు :**

వేసవి కాలంలో అధిక సమయం ఎండలో తిరగడం వలన ప్రజలు వడదెబ్బకు గురవుతారు. శరీరంలోని నీరు మరియు ఖనిజ లవణాలు తగ్గి డి హైడ్రేషన్‌కు గురై వడదెబ్బకు గురయ్యే అవకాశాలు ఉంటాయి.

**వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు : డాక్టర్ కీసర అశ్రితరెడ్డి**



ఎక్కువ సమయం ఎండలో తిరగరాదు. రైతులు వ్యవసాయ ఉపాధిహామీ కూలీలు ఎండలో పనిచేసే వారు ఉదయం 10 గంటల లోపే పని ముగించుకోని సాయంత్రం నాలుగు గంటల తర్వాత పని చేసుకోవాలని ఎండలో పనిచేయువారు ఎక్కువగా మంచినీళ్లు తాగాలని తలపైన రుమాలు లేదా టోపి పెట్టుకోవాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, ఉప కేంద్రంలో ఆరోగ్య ఆశా అంగనివాడీ కార్యకర్తల వద్ద లభించు ఓఆర్ఎస్ ప్యాకెట్ల ద్రావణం లేదా నిమ్మకాయ రసం, కొబ్బరి నీళ్లు, మజ్జిగ మొదలగు పానీయాలు తరచు తాగవలెను. ఈ విధంగా జాగ్రత్తలు తీసుకున్న వారికి వడదెబ్బ తగలకుండా ఉంటుంది.

**వడదెబ్బ తగిలిన వ్యక్తులకు కనిపించే లక్షణాలు :**

ఒకేసారి తీవ్రమైన జ్వరం. శరీర ఉష్ణోగ్రత 102 ఎఫ్‌కు మించి రావచ్చు. తలనొప్పి, తల తిప్పుట, వికారము, వాంతులు అగుట, విపరీతమైన చెమటలు పట్టడం, చర్మం పొడిగా మారడం రక్తపోటు తగ్గుట, తికమకపోవుట, మూర్ఛ, కడుపులో తిప్పడం నొప్పి రావడం, మరియు నీళ్ల విరేచనాలు, నాలుక పిడచకట్టుట, శరీరంకు కావాల్సిన నీరు తగినంత లభించకపోవడం, గుండె, మూత్రపిండాలు పనిచేయకపోవడంలతో మృతి చెందే అవకాశం కలదు. వడదెబ్బ వయసు మళ్లిన వారికి చిన్నపిల్లలకు ఎక్కువ వచ్చే అవకాశం కలదు. వడదెబ్బ తగిలిన వ్యక్తిని వెంటనే చల్లని ప్రదేశంకు తరలించి గాలి వెలుతురు బాగా తగులునట్టు చూడవలెను. ఈ విధంగా చూడడం వల్ల వ్యక్తిని ప్రాణాలతో కాపాడిన వాళ్లవుతామని తెలిపారు.

# యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ అంతర్‌రాష్ట్ర డ్రగ్ ప్లెడర్ అరెస్టు

మొదటి పేజీ తరువాయి

తేలింది. చౌటుప్పల్ మండలం తూప్రాన్‌పేట శివారులోని అశోక్ ఇంజనీరింగ్ కాలేజీని అడ్డాగా చేసుకుని డ్రగ్స్ సరఫరా చేయడానికి వచ్చాడన్న పక్కా సమాచారంతో చౌటుప్పల్ పోలీసులు ఏసీపీఐ ఉదయ్‌రెడ్డి ఆధ్వర్యంలో లహరిని అరెస్టు చేశారు. మరో నిందితుడు ఎడ్మింట స్పెన్సర్ పరార్‌లో ఉన్నట్లు డీసీపీ తెలిపారు. అరెస్టు అయిన నయాన లహరి నుండి 400ల గ్రాముల బ్లూ పెన్షన్ 60 డ్రగ్ ప్యాకెట్లు, సింథటిక్ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకుంటూ తెలిపారు. ఈ ముఠాకు బెంగాల్ రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల డ్రగ్స్ ముఠాలతో సంబంధాలు ఉన్నట్లుగా డీసీపీ పేర్కొన్నారు. ఈ ముఠా మూడు సంవత్సరాల నుండి ఈ ప్రాంతంలో ఇంజనీరింగ్ విద్యార్థులను అమాయక ప్రజలను టార్గెట్‌ఆ చేసుకుని సరఫరా చేస్తున్నట్లు రాజేష్‌చంద్ర తెలిపారు. అసలైన డ్రగ్స్ ముఠా నాయకుడు ఎడ్విన్ అరెస్టు అనంతరం ఆయన ముఖ్య అనచరుడు స్పెన్సర్ స్పెయిన్ల హరిలు డ్రగ్స్ సరఫరా కార్యకలాపాలను కొనసాగిస్తూ గోవా నుండి ఇతర రాష్ట్రాలకు కూడా విస్తరింపచేశారని డీసీపీ రాజేష్‌చంద్ర వివరించారు. అశోక్ ఇంజనీరింగ్ కాలేజ్ దగ్గర లహరి నుండి డ్రగ్ తీసుకురావడానికి వచ్చిన వ్యక్తి కాలేజీ విద్యార్థులకు ఇతర వినియోగదారులకు సరఫరా చేస్తాడని తెలిపారు. అంతర్‌రాష్ట్ర డ్రగ్స్ ముఠా గుట్టు రట్టు చేసి నిందితుని అరెస్టు చేసిన ఏసీపీ ఉదయ్‌రెడ్డి టీం సభ్యులు మల్లికార్జున్ రాజులను రాచకొండ కమిషనర్ డీసీపీ అభినందించారు.

## రాయితీపై జీలుగ, జనుము విత్తనాలు

**కేతేపల్లి, మే 18, ప్రభాతవార్త:**



వానాకాలం 2023 24 సంబంధించి రాయితీపై సరఫరా చేయుటకు కేతేపల్లి ప్రాథమిక సహకార సంఘం నందు జీలుగు, జనుము విత్తనాలు అందుబాటులో వున్నవి. కావున కావున రైతులు ఈ అవకాశం ఉపయోగించుకోగలరు. అవసరం ఉన్న రైతులు తమ యొక్క పట్టాదార్ పుస్తకం, ఆధార్‌కార్డు తీసుకొని వ్యవసాయ శాఖ కార్యాలయంలో సంప్రదించగరు. ప్రభుత్వ రాయితీ మినహాయించిన తర్వాత జీలుగ 30కెజి బస్తా ధర రూ. 842.70లు (రైతు చెల్లించవలసినది) జనుము 40కెజి బస్తా ధర. 1224.80లు పచ్చిరొట్ట పంటలను పూత దశలో నేలలో కలియ దున్నటం వలన భూమిక నత్రజని స్థిరీకరణ జరిగి నేల భూసారం పెరుగుతుంది.

# పట్టణంలో విఓఏల ర్యాలి, ధర్నా


**దేవరకొండ,18మే,ప్రభాతవార్త:**



ఐకెపి వివోఏ ఉద్యోగ సంఘం రాష్ట్ర కమిటి పిలుపుమేరకు 32వ నిరవధిక సమ్మెలో భాగంగా గురువారం పట్టణంలో ర్యాలి నిర్వహించి ఆర్‌డివో కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలో వస్తే ఐకెపి వివోఏల సమస్యలు పరిష్కారం అవుతాయానుకుంటే గ్రేడింగ్ విధానంతో పనిభారం మోపుతూ ఇబ్బందుకుల గురిచేస్తుందన్నారు. గ్రామాలలోని మహిళలను ముందుకు నడిపించడంలో, ఉపాధికల్పనలో వారికి ఆర్థికంగా,సామాజికంగా తోడ్పడే వివోఏలు నిరుపేద ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనార్టీ కుటుంబాలకు చెందినవారని, అందులో మహిళ వివోఏలే ఎక్కువగా ఉన్నారన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం తమ మొండి వైఖరివీడాలని అన్నారు.గత 32రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మెచేస్తున్న వారిని ప్రభుత్వం పట్టించు కోకపోవడం ధారుణమన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వ చర్చలకు పిలిచి విఓఏలను సెర్ప్‌ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం 26వేలు, సాధరణ భీమా 10లక్షలు,ఉద్యోగ భద్రత, సెర్ప్‌నుండి ఐడికార్డులు, అర్హులైనవారికి సిసిలుగా ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిదంగా ఇతర సమస్యలు పరిష్కరించే విదంగా ప్రభుత్వం తక్షణం చర్యలు చేపట్టాలని లేనిఎడల ఈ పోరాటం ద్వారా తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బిజిలి లింగయ్య, ఎస్ఎఫ్ఐ నాయకులు బుడిగ వెంకటేష్, ముదిగొండ రామదాస్, శరత్, సైదాబేగం, జంగయ్య, లింగయ్య ,పర్వానా, నిర్మల, చంద్రకళ, నగేష్, మంజుల, శ్రీదేవి, వెంకటేష్, వెంకన్న, వెంకటేష్ , తదితరులు పాల్గొన్నారు.

## వేగవంతంగా స్పిల్ వే పనులు జూన్ చివరికల్లా పూర్తి ఎస్ఈ ధర్మానాయక్

**నాగార్జునసాగర్, మే 18, ప్రభాతవార్త:**



నాగార్జునసాగర్ డ్యాం స్పిల్ వే పనులు వేగవంతంగా జరుగుచున్నాయని నాగార్జునసాగర్ ప్రాజెక్టు సూపరింటెండెంట్ ఇంజనీర్ ధర్మానాయక్ తెలిపారు. నాగార్జునసాగర్ డ్యాం అత్యంత కీలకమైన స్పిల్ వే మరమ్మత్తు పనులు రూ.19.99కోట్లతో చేపడుతున్న పనులు జరుగుతున్నాయి. స్పిల్ వే పనులు వర్షాకాలం రాకముందే పూర్తి చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. బకెట్ పోర్షన్ గుంతలకు కాంక్రీట్ పనులు పూర్తయ్యాయి. స్పిల్‌వే భాగంలో ఏర్పడిన గుంతలను పూడ్చే పనులు జరుగుతున్నాయి. అన్ని నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పనులను నిర్వహిస్తున్నామని వారు తెలిపారు.

## నాగార్జున కొండను సందర్శించిన మయన్మార్ బృందం

**నాగార్జునసాగర్, మే 18, ప్రభాతవార్త:**




ప్రముఖ పర్యాటక ప్రాంతమైన నాగార్జున కొండను మయన్మార్ మత వ్యవహారాలు, సాంస్కృతిక మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి బృందం గురువారం సందర్శించింది. ఈ బృందంలో ఆ శాఖ డిప్యూటీ డైరక్టర్ జనరల్ న్యోమైంట్‌టున్, అసిస్టెంట్ డైరక్టర్లు టున్‌టున్‌ఎయ్, ఫియోప్యాకొకో, మే మైటోనోకో ఉన్నారు. ముందుగా విజయపురిసౌత్‌లోని హరిత రిసార్ట్‌కు చేరుకున్న ఈ బృందానికి టూరిజం మేనేజర్ శ్రీనివాస్ ఘన స్వాగతం పలికారు. హరిత రిసార్ట్స్‌లో ఆతిథ్యం స్వీకరించిన అనంతరం నాగసిరి లాంచీలో కొండకు చేరుకున్నారు. అక్కడ మ్యూజియంలోని బుద్ధుని చరిత్ర, పాలరాతి విగ్రహాలను, శిల్పాలను, ప్రధాన స్థూపాలతో పాటు పురాతన ఆనవాళ్ళను క్షుణ్ణంగా పరిశీలించారు. నాగార్జున కొండ ప్రత్యేకత,చారిత్రక అంశాలను పురావస్తు పరిశోధకులు డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి మయన్మార్ బృందానికి వివరించారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ ఏడి లాజ్వంత్ నాయుడు, బుద్ధవనం డిజైన్ ఇంచార్జ్ శ్యాంసుందర్‌రావు, దత్తు, వినయతుల్లా, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చే విధంగా పనిచేయాలి: జెడ్పి చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి

**నల్లగొండ టౌన్, మే 18, ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చే విధంగా ఉద్యోగులు పని చేయాలని జెడ్పి చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం జిల్లా ప్రజాపరిషత్ నల్లగొండ కార్యాలయంలో జెడ్పి చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి చేతుల మీదుగా కారుణ్య నియామకం పథకం క్రింద నలుగురు అభ్యర్థులకు ఆఫీస్ సబార్డినేట్‌గా ఉత్తర్వులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ. యస్.ప్రేమ్‌కరణ్‌రెడ్డి, డిప్యూటి సీఈఓ జి. కాంతమ్మ, పంచాయితీ రాజ్ మినిస్టీరియల్ సంఘం జిల్లా అధ్యక్షులు కె. రాంబాబు, నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి. సోమేష్, పర్యవేక్షకులు జి. సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**చండూరు,18మే,ప్రభాతవార్త:**

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం తొలివేదుక 1994-95 బ్యాచ్‌కు చెందిన గాంధీజీ పాఠశాల విద్యార్థుల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఈ నెల21ఆదివారం నిర్వహిస్తున్నట్లు ఆ బ్యాచ్‌కు సంబం దించిన విద్యార్థులు ఒక ప్రకటనలో తెలిపారు. పూర్వ గాంధీజీ పాఠశాల ప్రస్తుతం గీతా విద్యా విద్యాసంస్థలు పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆ సంవత్సరానికి సంబంధించిన విద్యార్థులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.

## విత్తనాల దుకాణాల తనిఖీ

**చండూరు,18మే,ప్రభాతవార్త:**



ఫర్టిలైజర్ దుకాణాలలో నకిలి విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని జరిపితే గురువారం వ్యవసాయ శాఖ అధికారి పి. మల్లేష్ స్థానిక ఎ.నవీన్ కుమార్ హెచ్చరించారు.గురువారం రైతులు విక్రయించే విత్తనాల దుకాణాలను తనిఖీలు నిర్వహించారు. వానాకాలం సమీపిస్తున్నందున నకిలి విత్తనాలని అరికట్టడంలో భాగంగా ఈ తనిఖీలు చేపట్టినట్లు వారు తెలిపారు. పత్తి విత్తనాల క్రయ విక్రయాలు చేసే డీలర్లు రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని వారు ఆదేశించారు. విత్తనాలు, ఎరువులకు సంబంధించిన బిల్లులు, ఇతర రసీదులు ఉంటేనే క్రయవిక్రయాలు జరపాలని ,లేనిచో విత్తన చట్టం అనుసరించి చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రైతు సోదరులు విత్తనాల లైసెన్స్‌లు ఉన్న దుకాణాలలోనే విత్తనాలు కొనుగోలు చేసి సంబందించిన బిల్లు ఖాళీ ప్యాకెట్‌లను సీజన్ మొత్తం అయిపోయేవరకు బద్రపరుచుకోవాలని సూచించారు.నాగలి సాలు తడిసేంతవరకు వర్షం పడినప్పుడు మాత్రమే విత్తనాలు వేసుకోవాలని లేనిచో విత్తనాలకు పెట్టే పెట్టుబడి పెరుగుతుందని అన్నారు.

## సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలి

**నడిగూడెం మే 18 ప్రభాతవార్త**



ఈనెల 19న కోదాడలో జరిగే శాసనసభ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు మండలంలోని బృందావనపురం, కర్విరాల, నడిగూడెం, సిరిపురం తదితర గ్రామాలలో కర పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు బూత్కు రి వెంకటరెడ్డి, ప్రధాన కార్య దర్శి ఏపూరి సుధీర్ మాట్లాడుతూ పార్టీ శ్రేణులంతా సమావేశానికి తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్రంలో జరగబోయే శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్య క్రమంలో పార్టీ నాయకులు నాగరాజు, రేపాల పురుషోత్తం, భిక్షపతి, సతీష్, వీరయ్య, సోమయ్య, ఉపేందర్, పుల్లయ్య, నీ లిమాగాంధీ, నర్సిరెడ్డి, గురునాథం, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టాలి

**నడిగూడెం మే 18 ప్రభాతవార్త**



ఏబిసిడి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించేందుకు పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని మండల ఎంఎస్‌పి అధ్యక్షులు మిట్టదనుకుల మోష అన్నారు. గురువారం స్థానికంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీల ఏబిసిడిల వర్గీ కరణలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. రానున్న ఎన్నికలలో పాలకులకు తగిన గుణపాఠం చెపుతామన్నారు. ఈ కార్య క్రమంలో నవీన్‌కుమార్, భార్గవ్, నమ్రుత్ తదితరులు పాల్గొన్నారు.

## విప్లవ ప్రతిఘటన ఉద్యమ అరుణతార ధర్మన్న అమరత్వం చిరస్మరణీయం

***ఆలేరు, మే 18, ప్రభాతవార్త:***



పీడిత ప్రజల కోసం సమ సమాజ స్థాపనకు తన ప్రాణాలను అర్పించిన విప్లవోద్యమ అరుణతార కామ్రేడ్ దర్మన్న అమరత్వం చిర స్మరణీయమని సీపీఐ ఎమ్మెల్ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మామిడాల బిక్షపతి అన్నారు. ఆలేరు మండల కేంద్రంలో టంగుటూరు గ్రామ సర్పంచ్ కామ్రేడ్ ఈక్కిరి దర్మన్న 18వ వర్ధంతి సభ సందర్భంగా సభకు ముందు అమరుల స్తూపం వద్ద జెండా ఎగరవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి సహదేవ్, నాయకులు కల్లెపు అడవయ్యా, గడ్డం నాగరాజ్, ఈక్కిరి శ్రీనివాస్, మార్చోడు సిద్దేశ్వర్, టంగుటూరు సర్పంచ్ కట్టా సమరసింహారెడ్డి, మామిడాల బాల మల్లేష్, ఎలగందుల సిద్దులు, కల్లెపు శంకర్, కొత్తపేట, వీంమల్లు, పంజాల మురళి, శిఖలం, కుమారస్వామి, మామిడాల ప్రశీణ్, ఇక్కిరి మధు, కొత్తపేట, బాలరాజ్, ఇక్కిరి సిద్దులు పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి: పంగ కిషన్

***ఆలేరు, మే 18, ప్రభాతవార్త:***



కార్మికుల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని బీఆర్‌టీయు రాష్ట్ర పెయింటర్ అధ్యక్షులు పంగ కిషన్ అన్నారు. గురువారం స్థానిక పట్టణ కేంద్రం రహదారి బంగ్లాలో లేబర్ కార్డు ద్వారా లబ్ది పొందిన సాదారణ మరణం, వివాహన కానుక, ప్రసూతి కానుక, వివిధ రకాల లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు ఉమ్మడి రాష్ట్రంలో కార్మిక బీమా మూడు లక్షలు ఉంటే, సీఎం కేసీఆర్ ఆరు లక్షలు చేశారని , కార్మికులకు సాధారణంగా చనిపోత ఆర్థిక సాయం ఒక లక్ష 30 వేలు ఇస్తుందని, సభ్యత్వం కలిగి ఉన్న ప్రతి కార్మికుని కుటుంబంలో పెళ్లికి 30,000 భవన నిర్మాణ కార్మిక ప్రసూతి ఖర్చులకు 30000 కూడా అందిస్తుందన్నారు. లేబర్ కార్డును కార్మికులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌టీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు మేముల మారయ్య, బీఆర్ఎస్ కేయు జిల్లా అధ్యక్షులు కందుల నర్సింహారావు, పీఆర్‌టీయు రాష్ట్ర ఉపాద్యక్షులు మొయినుద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి పంగ దశరథ, సుంచు మహేందర్, గ్యాదపాక బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన ఎస్ఐ, ఏఓ

***కేతేపల్లి, మే 18, ప్రభాతవార్త:***



జిల్లా ఎస్పి అపూర్వరావు ఐపిఎస్ ఆదేశాల మేరకు రాబోవు వానాకాలం సీజన్‌లో రైతులు నకిలీ విత్తనాలు, ఎరువుల వల్ల నష్టపోకుండా వుండడానికి మండలంలోని అన్నీ ఎరువుల దుకాణాలని ఎస్ఐ మరియు ఏఓ కేతేపల్లి తనిఖీ నిర్వహించడం జరిగింది. రైతులు నకిలీ విత్తనాల పట్ల జాగ్రత్తగా ఉండాలని మరియు ఏదైనా సమాచారం తెలిస్తే స్థానిక ఎస్ఐ మరియు ఏఓ కేతేపల్లికి తెలియపర్చగలరని కోరారు.

## ఆలేరు పట్టణ అభివృద్దే లక్ష్యం: పుట్ట మల్లేష్

***ఆలేరు, మే 18, ప్రభాతవార్త:***



ఆలేరు నియోజకవర్గం కేంద్రం అభివృద్ధి లక్ష్యమని ఆలేరు బీఆర్ఎస్ పార్టీ పట్టణ అద్యక్షులు పుట్ట మల్లేష్ అన్నారు. గురువారం స్థానిక పట్టణ కేంద్రంలో చేపట్టిన అండర్‌పాస్ నిర్మాణ పనులు తిరిగి ప్రారంభమైన సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు పనులను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అండర్‌పాస్ నిర్మాణంలో భాగంగా ఇండ్లు కోల్పోయిన బాదితులకు ప్రభుత్వం తరపున రావాల్సిన నష్ట పరిహారాన్ని ఎమ్మెల్య ప్రత్యేక చొరవతో బాదితులకు న్యాయం చేశారని అన్నారు. కొన్ని అనివార్య కారణాల వల్ల అందని వారికి కూడా తొందరలో నష్టపరిహారం అందిస్తామని అన్నారు. అభివృద్ధిని చూసి ఎవరూ లేకనే విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఎవరెన్ని విమర్శలు చేసిన మరో వంద రోజుల్లో అండర్‌పాస్ నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆడెపు బాలస్వామి, దాసి సంతోష్, ఆర్డిఏ నెంబర్ పంతం కృష్ణ, ఆత్మ కమిటీ చైర్మన్ జెల్లీ నర్సింహులు, యూత్ అద్యక్షులు పూల శ్రవణ్, మోర్చాల రమణారెడ్డి, జింకల రామకృష్ణ, జింకల భరత్, టీంకు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ కళాశాలలో అడ్మిషన్లకు ఆహ్వానం

***ఆత్మకూర్‌ఎస్, మే 18, ప్రభాతవార్త:***

ఆత్మకూర్ మండల కేంద్రంలోని మోడల్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం కోసం విద్యార్థిని విద్యార్థులు దరఖాస్తు తీసుకోవాలని ప్రిన్సిపల్ బాగ్యలక్ష్మి తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటలో విడుదల చేశారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో చేరేందుకు గ్రూపుకు 40 మంది చొప్పున ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ గ్రూపులకు గాను ధరఖాస్తు చేసుకోవాలని కోరారు. పదవ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులు నేరుగా కళాశాలకు వచ్చి దరఖాస్తు చేసుకోవచ్చుని వారు తెలిపారు. ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఎస్.సి. స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో గ్రూప్స్ ఇతర పరీక్షలకు ఉచిత వసతి


### శిక్షణకు ఈనెల 21న ప్రవేశ పరీక్ష నిర్వహణ

***ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:***

తెలంగాణ స్టేట్ షెడ్యూల్డ్ కులాల స్టడీ సర్కిల్ హైద్రాబాద్ ఆధ్వర్యంలో టిఎస్‌పిఎస్‌సి గ్రూప్స్, ఆర్.ఆర్.బి బ్యాంకింగ్, ఎస్.ఎస్.సి నిర్వహించే పరీక్షలకు ఉచిత శిక్షణకు ఫౌండేషన్ కోర్సు 1 బ్యాచ్ 2023 ఎంపికకు ఈనెల 21 తేదిన ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు స్టడీ సర్కిల్ డైరక్టర్ పడిదల నవీన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న నల్లగొండ యాదాద్రి జిల్లాల ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ అభ్యర్థులకు ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపిక చేస్తామన్నారు. ప్రవేశ పరీక్ష ఈనెల 21న ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నాం 1 గంటల వరకు శ్రీ చైతన్య హై స్కూల్, డివికె రోడ్, నల్లగొండలో నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్లను ఈ నెల 17 నుంచి వెబ్‌సైట్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. ఇతర సమాచారం కొరకు సెల్ 8465035932, 9603167257, 9010895239 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు.

## పేదలకు అండగా ఉంటా మీ సేవకుడిగా పని చేస్తా

***తిప్పర్తి, మే 18, ప్రభాతవార్త:***



నల్లగొండ నియోజకవర్గంలో ఎవరికీ ఏ ఆపద వచ్చిన తన వంతు సహకారంతో తాను నిరంతరం తాను అండగా ఉంటానని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్ అన్నారు. ఆయన గురువారం తిప్పర్తి మండలంలోని శిలార్మియాగూడెంలో కొత్తపల్లి గురువయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఈరోజు దశదిన కర్మ సందర్బంగా ఆయన హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబానికి రూ. 10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ఏ ఆపద వచ్చిన మీకు అండగా మీలో ఒకడిగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి సైదులు, జానయ్య, శ్రీను, పిచ్చయ్య, జగన్, బొబ్బిలి జనార్థన్, శైలజా, జానమ్మ, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వయో వృద్ధుల సంరక్షణ బాధ్యత తప్పనిసరిగా తీసుకోవాలి

***తుంగతుర్తి 18 ప్రభాతవార్త***



వయో వృద్ధుల బాధ్యత తప్పనిసరిగా తీసుకోవాల్సిన బాధ్యత కుమారులపై ఉందని జిల్లా సంక్షేమ అధికారిణి జ్యోతి పద్మ సూచించారు. గురువారం తూర్పుగూడెం గ్రామంలో గ్రామానికి చెందిన గుండగాని రామయ్య బుచ్చమ్మల తన కుమారులు తమ బాగోగులు చూడడం లేదంటూ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామానికి విచ్చేసి సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను కంటికి రెప్పలా కాపాడినప్పుడే మీ యొక్క పిల్లలు మిమ్మలను కూడా వృద్ధాప్యంలో చక్కగా ఆదరిస్తారని అన్నారు. వయో వృద్ధుల పట్ల ఎవరైన అమానుషంగా ప్రవర్తించినట్లయితే వారి పట్ల కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. వయో వృద్ధుల పట్ల కుమారులు దయ జాలి సహనం ప్రదర్శిస్తూ వారి బాగోగులు చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కుమారులపై ఉందన్నారు. వయో వృద్ధుల పట్ల ఎవరు నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఈ మేరకు గ్రామస్తుల సమక్షంలో కుమారులను పిలిపించి సమస్యను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుజ్జ పూలమ్మ, తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపిడిఓ భీంసింగ్, సిడిపిఓ శ్రీజ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు యువక మండలి జిల్లా ఉపాధ్యక్షులుగా అజయ్‌కుమార్

***తుంగతుర్తి 18 ప్రభాతవార్త***



మండల కేంద్రానికి చెందిన పెద్దబోయిన అజయ్‌కుమార్ తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు యువక మండలి జిల్లా ఉపాధ్యక్షులుగా గురువారం ఎన్నికయ్యారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ జిల్లాలో సంఘం బలోపేతం కోసం కృషి చేస్తానని తన ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు నల్లగుంట్ల సందీప్, సభ్యులకు, మున్నూరుకాపు సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు.

## సుంకరి వీరయ్యకు నివాళులు అర్పించిన ఏపూరి సోమన్న

***నాగారం 18 ప్రభాతవార్త***



ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సుంకర వీరయ్య దశదిన కార్యక్రమానికి వైఎస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి ఏపూరి సోమన్న విచ్చేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ.5000 ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో దున్నపోతుల చంద్రశేఖర్, చింతకుంట్ల పరమేష్, ఏపూరి యాకన్న, షేక్ అక్బర్, బషీర్, రాము, శ్రీను, విష్ణు, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు యువక మండలి మండల అధ్యక్షుడిగా కరుణాకర్

***అర్వపల్లి 18 ప్రభాతవార్త***

మున్నూరుకాపు యువక మండలి జాజిరెడ్డిగూడెం మండల అధ్యక్షుడిగా కడారి కరుణాకర్ గురువారం ఎన్నికయ్యారు. ఈ మేరకు నియామక పత్రాన్ని సూర్యాపేట జిల్లా మున్నూరుకాపు అధ్యక్షుడు ఎలిమినేటి రమేష్, మున్నూరుకాపు యువక మండలి జిల్లా అధ్యక్షుడు నల్లగుండ్ల సందీప్, పర్సాయపల్లి సర్పంచ్ పుష్పాల శేఖర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రబాకర్, సోమశేఖర్, రవికాంత్, ఏకస్వామి, వినయ్ తదితరులు ఉన్నారు.

# ప్రశాంతంగా ఎడ్‌సెట్ ప్రవేశ పరీక్ష

**పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన**

**ప్రొఫెసర్ లింబాద్రి, గోపాల్ రెడ్డి**

*నార్కట్‌పల్లి, మే 18 ప్రభాతవార్త*



తెలంగాణ వ్యాప్తంగా రెండేళ్ళ బిఈడి కోర్సులో ప్రవేశానికి మహాత్మాగాంధి విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో గురువారం నిర్వ హించిన టిఎస్ ఎడ్‌సెట్ 2023 ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. విశ్వవిద్యాలయం ఆవ రణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉదయం సెట్ నిర్వహణ అధికారులు ఏర్పాట్లను పరిశీలించి ప్రశ్నాపత్రాల కోడ్‌లను విడుదల చేశారు. అనంతరం నల్లగొండ లోని ఎస్వీఆర్ పాఠశాల ఆవరణలోని డిపిఎంఎస్ ఆన్లైన్ పరీక్ష కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర ఉన్న విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి, ఎంజియు వైస్ చాన్స్‌లర్ ఎడ్‌సెట్ చైర్మన్ ప్రొ॥సిహెచ్.గోపాల్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొ॥టి.కృష్ణారావు తదితరులు తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొత్తం 49 కేంద్రాలలో కంప్యూటర్ ఆధారిత పరీక్షను రోడు మొత్తంలో మూడు విడతల్లో నిర్వహించినట్లు, 86.7 హాజరుశాతం నమోదయ్యిందని తెలిపారు. మొత్తం పరీక్షా విధానాన్ని విశ్వవిద్యాలయంలో టిసిఎస్ సహకారంతో ఏర్పాటు చేసిన కమాండ కంట్రోల్ రూం నుండి పర్యవేక్షించారు. సాంకేతికతను ఉపయోగించి ఎటువంటి లోపాలు తలెత్తకుండా సమర్థవంతంగా విద్యార్థులకు వ్యయప్రయాసలు లేకుండా నిర్వహించడం జరుగుతుందని వారు వివరించారు. ఎటువంటి పొరపాట్లు దొర్లకుండా సమర్థ వంతంగా పరీక్షను నిర్వహించి నందుకు సహకరించి సిబ్బంది, అధికారులు అందరినీ అభి నందించి సంతోషాన్ని వ్యక్తం చేశారు. భవిష్యత్తులో యూనివర్సిటీ మరిన్ని బాధ్యతలను తీసుకుని ముందుకు సాగుతుందని విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమాల్లో ఆచార్యుఉల అల్వాల రవి, శంకర్‌బొడ్డుపల్లి రామకృష్ణ, గంపల మధుకర్, రాఘవేంద్ర, లక్ష్మల్ల, మధు, శ్రీనివాస్ రెడ్డి, వెంకటాచారి, ప్రసాద్ ఇబ్రహిం, అధికారులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## 20నుండి మేరి లైఫ్ మేరి స్వచ్ఛ షహర్

**...కమీషనర్ వెంకటయ్య**

*దేవరకొండ,18మే,ప్రభాతవార్త:*

జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవానిన పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం పట్టణ అభివృద్ధి, గృహ నిర్మాణ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మేరి లైఫ్ మేరి స్వచ్ఛ షహర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు దేవరకొండ మున్సిపల్ కమీషనర్ వెంకటయ్య అన్నారు. గురువారం వార్డుల ఆఫీసర్లు, మెప్మాఆర్పిలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన చర్చించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ మేరి లైఫ్ మేరి స్వచ్ఛ షహర్ కార్యక్రమంలో భాగంగామే 20నుండి జూన్ 5వ తేదివరకు 15రోజుల పాటు రీసైక్లింగ్ ప్రక్రియకు ఉపయోగపడే వస్తువుల సేకరించనున్నట్లు తెలిపారు. అందుకు మున్సిపాలిటీలో 20వార్డులలో కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. స్థానికంగా ఉండే ప్రజలు రీసైక్లింగ్‌కు ఉపయోగపడే దుస్తులు, బొమ్మలు, పాత పుస్తకాలు తదితర నిరుపయోగంగా ఉండే వస్తువులను ఆయా కేంద్రాలలో అందజేయాలని సూచించారు. సేకరించిన వస్తువులను రీసైక్లింగ్‌కు వినియోగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని కోరారు. వార్డు ప్రజలకు తెలిసేలా వార్డు ఆఫీసర్లు అవగాహన కలిగించాలని, ఫ్లెక్సీలు పోస్టర్ల ద్వారా ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డుల ఆఫీసర్లు, మెప్మా ఆర్పిలు ఉన్నారు.

## విద్యార్థి దశలోనే లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడాలి

*నార్కట్‌పల్లి, మే 18 ప్రభాతవార్త*



విద్యార్థి దశనుండే లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టమైనా ఇష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలను సాధించడంతోపాటు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని జిల్లా యువజన సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి మేడి హరికృష్ణ అన్నారు. ఇటీవలి ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో మండలంలోని గోపలాయిపల్లి గ్రామానికి చెందిన తిరుగుడు ఎర్రయ్య ఆకుమంచ కుమార్తె తిరుగుడు గ్రీష్మ బైపిసిలో 440/433 మార్కులు సాధించి తన ప్రతిభను చాటుకున్న విషయం తెలుసుకుని వారి నివాసానికి వెళ్ళి గ్రీష్మను సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో యువజన నాయకులు బోయిని మహేశ్, గడగోజు ఎల్లాచారి, దేశగాని లెనిన్, తిరుగుడు మహేశ్, దేశగాని నగేష్, సట్టు భాను, ఏలుకొండ వేణు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బ్యాంకు ఖాతాలపై అవగాహన

*నార్కట్‌పల్లి, మే 18 ప్రభాతవార్త*



విద్యార్థులకు బ్యాంకు ఖాతాలయొక్క ప్రాముఖ్యత, ఉపయోగించవలసిన విధానాలు, ఎడ్యుకేషనల్ లోన్‌ను ఎలా తీసుకోవాలో వంటి విషయాలపై తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాల విద్యార్థులకు యునియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ పాండు నాయక్ వివరించారు. గురువారం ఫైనాన్షియల్ ఇంక్లూషన్ పెంచడం కోసం జనసురక్ష కార్యక్రమంలో భాగంగా కాలేజ్‌లోని విద్యార్థులచే బ్యాంకు ఖాతాలు తెలిరిపించారు. అటల్ పెన్షన్ యోజక, ప్రధాన్ మంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన, ప్రధాన మంత్రి సెరక్ష భీమా యోజన వంటి పథకాలపై విద్యార్థులకు అవగాహన కల్పిం చారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, ప్రిన్సిపాల్ షేక్ సుల్తానా, వైస్ ప్రిన్సిపల్ పద్మ, హెచ్ఓడి అపర్ణ, నీలిమ, సరిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బావోజీలకు గౌరవ వేతనం అందించాలి

**.... ఎమ్మెల్యే**

*దేవరకొండ,18మే,ప్రభాతవార్త:*



గిరిజన దేవాలయాలలో పనిచేసే బావోజీలకు దూపదీప నైవేద్యం పథకం ద్వారా గౌరవ వేతనం అందించాలని దేవరకొండ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ గురువారం హైదరాబాద్‌లో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిని కలిసి కోరారు. అనంతరం మంత్రికి వినతి పత్రం అందజేశారు. నెల రోజులలో బావోజీలకు గౌరవ వేతనం అందిస్తామని మంత్రి హామి ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## రోడ్డు పై గుంతలు పట్టించుకోని నాయకులు

*నార్కట్‌పల్లి, మే 18 ప్రభాతవార్త*



కాంట్రాక్టర్లు రోడ్డు వేసినప్పుడు ఫోటోలు దిగడంతోనే పని పూర్తకాదు వాటి నాణ్యతను కూడా పట్టించుకోవాలని గ్రామ ప్రజలు నిలదీస్తున్నారు. వీధులలో ఉన్న రోడ్లపై గుంతలు పడి రాకపోకలకు ఇబ్బందులు కలిగించడమే కాదు వాహన చోదకుల ప్రాణాల మీదకు కూడా వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలోని బజారు దొడ్డి ప్రాంతంలో రోడ్డుపై పడిన గుంతలో బైక్ నడుపుతూ అదుపు తప్పి కింద పడి ఇద్దరు గాయాలపాలయ్యారు, నేతలకు ఎన్నిసార్లు చెప్పినా ఎటువంటి ఫలితం లేదని గ్రామ పంచాయితీ కార్యదర్శి కి చూపించి వెంటనే చర్యలు చేపట్టాలని స్థానికులు విన్నవించగా 5 రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. నూతనంగా వేసిన సిసి రోడ్లే అయినా నాణ్యతాలోపం వల్లనే ఇటువంటి పరిస్థితి ఏర్పడిందని పలువురు అంటున్నారు.

## బ్యాంకు శాఖను ఏర్పాటు చేయండి...

*నార్కట్‌పల్లి, మే 18 ప్రభాతవార్త*



మండలంలో ఆరు రెవెన్యూ గ్రామాలు ఏడు గ్రామ పంచాయితీల కూడలిగా ఉన్న అక్కెనపల్లి గ్రామ కూడలి లో నూతన యునియన్ బ్యాంకు శాఖను మంజూరుచేయాలంటూ ఆ బ్యాంకు అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు గ్రామ మాజి ఎంపిటిసి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్ము యాదయ్య. గ్రామ కూడలిలో బ్యాంకు ఉంటే ప్రజలకు బ్యాంకు అవసరాలకు మండల కేంద్రానికి రాకుండా ఉండే విధంగా ఉంటుందని ఆయన కోరారు.

## కళ్యాణ లక్ష్మి పేదలకు వరం

**...ఎమ్మెల్యే**




*దేవరకొండ,18మే,ప్రభాతవార్త:*

కళ్యాణ లక్ష్మి పేదలకు వరం అని ఎమ్మెల్యే రవీంద్రకుమార్ అన్నారు. గురువారం పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవరకొండ మండలానికి చెందిన 24మంది లబ్దిదారులకు రూ.24లక్షలు, డిండి మండలానికి చెందిన 12మందికి రూ.12లక్షల కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను ,చీరలను లబ్దిదారులకు అందజేశారు. కళ్యాణలక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహిళలను ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రభుత్వ పథకాల ద్వారా అత్యధికంగా దేవరకొండ నియోజకవర్గ ప్రజలు లబ్దిపొందడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సలహాదారు మారుపాకుల సురేష్‌గౌడ్, వైస్ ఎంపిపి చింతపల్లి సుభాష్, రైతుబంధు అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు టివిఎన్ రెడ్డి, మునికుంట్ల వెంకట్‌రెడ్డి, పొన్నబోయిన సైదులు, మేకల కాశన్న, గోసుల అనంతగిరి, బొడ్డుపల్లి కృష్ణ, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

*నార్కట్‌పల్లి, మే 18 ప్రభాతవార్త*



ఇటీవలి అనారోగ్యంతో మరణించిన పట్టణ కేంద్రానికి చెందిన పుల్లెంల సాయిలు మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ గురువారం చిరుమర్తి చేయూత ఫౌండేషన్ చిరుమర్తి మనోజ్ సాయిలు దశదిన కర్మలో పాల్గొని చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి పది వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

## వయో వృద్ధుల పోషణ ఫిర్యాదుల వెబ్ పోర్టల్‌ని ప్రారంభించిన స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ ఖుష్బూగుప్తా

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:





మహిళా, శిశు, దివ్యాంగుల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యములో వయో వృద్ధుల పోషణ ఫిర్యాదుల వెబ్ పోర్టల్‌ని స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ ఖుష్బూగుప్తా గురువారం ప్రారంభించారు. పిల్లల నిరాధారణకు గురైన తల్లిదండ్రులు తమ పిల్లలపై ఫిర్యాదులను వెబ్‌సైట్ లో ఫిర్యాదు చేయవచ్చని ఆమె సూచించారు. వయో వృద్ధులు మొబైల్ ఫోన్ ద్వారా గాని, ఆన్‌లైన్ సేవా కేంద్రాలు మీ సేవ కేంద్రముల ద్వారా లేదా వారి ఇంటి నుండే నేరుగా ఈ వెబ్ పోర్టల్‌లో ఫిర్యాదులు నమోదు చేయవచ్చని పేర్కొన్నారు. జిల్లాలోని 03 రెవెన్యూ డివిజన్ల పరిధిలోని అన్నీ దరఖాస్తులను ఇక నుండి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయాలని, గతములో ఇచ్చిన దరఖాస్తులను కూడా ఆన్‌లైన్ చేయాలని ఆదేశించారు. ఎవరైనా ఇట్టి విష యములో ఫిర్యాదు చేసే విధానములో సమస్యలు ఉంటే హెల్ప్‌లైన్ నెం. 14567ని సంప్రదించ వాలని తెలంగాణ మహిళా, శిశు, దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ రూపొందించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు. అంతే కాకుండా వయో వృద్ధుల కోసం ఆపదలో ఉన్న వారి కోసం రెస్క్యూ వాహనము (చేయూత వెహికిల్)ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని కె.వి. కృష్ణవేణి, క్షేత్ర భాద్యత అధికారి యం.నాగిరెడ్డి, కార్యాలయ సిబ్బంది జి. శ్రీహరి, జె. వెంకట్‌రెడ్డి మరియు వయో వృద్ధుల సంక్షేమ సంఘం జిల్లా సభ్యులు ఎస్. మల్లిఖార్జున, సుదర్శన్‌రెడ్డి, బి. శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా ప్రాంగణంపై శ్రద్ధ ఏదీ..!

నేరడిగొండ, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని లక్కంపూర్ (జి) గ్రామపంచాయతీలో క్రీడా ప్రాంగణం రాళ్ల రప్పలతో కూడి ఉంది. పేరుకు మాత్రమే అది క్రీడా ప్రాంగణం కానీ ఏమాత్రం దానిపై శ్రద్ధ లేకుండా అధికారులు వ్యవహరిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ గ్రామాన క్రీడా ప్రాంగణాలు నిర్మిస్తున్న విషయం తెలిసిందే. కానీ నేరడిగొండ మండలంలోని లక్కంపూర్ (జి) గ్రామ



పంచాయతీలో బోర్డు మాత్రమే స్పష్టంగా ఉంది.

కానీ క్రీడా ప్రాంగణానికి గల సదుపాయాలు ఏమి లేవు. ఈవిషయమై స్థానిక సర్పంచులు వివరణ కోరగా ఎటువంటి వివరణ అందించలేదు. స్థానిక సెక్రటరీని వివరణ కోరగా ప్రభుత్వ భూమి లేనందువలన ఊరి వాళ్ల భూమి క్రీడా ప్రాంగణంగా ఉపయోగంలో ఉంది. నూతన క్రీడా ప్రాంగణం బోర్డును మాత్రమే నెలకొల్పాము తర్వాత స్థాయిలో దీనిని అభివృద్ధి చేస్తామంటూ వివరణ ఇచ్చారు.

## జహీర్ రంజనీ నోరు అదుపులో పెట్టుకో

### - బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి రాళ్లబండి మహేందర్

ఆదిలాబాద్, ప్రభాతవార్త:




ఆదిలాబాద్ మున్సిపాలిటీలో అధిపత్యం చెలాయిస్తున్న జహీర్ రంజాని చర్యలను బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి రాళ్లబండి మహేందర్ ఖండించారు. గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి అయినటువంటి మహేందర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన రంజానీ ఖబర్దార్ అక్రమాలు చేసి కోట్లకు పడగలెత్తిన జహీర్ రంజాని మా కార్యకర్తలకు చెప్పే స్థాయిలో లేడన్నారు. ఆయన చేస్తున్న అక్రమ కార్యకలాపాలను ప్రజల ముందు ఉంచుతామని తెలిపారు. బీజేపీ నాయకులపైన దౌర్జన్యం చేయడానికి ప్రయత్నం చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈసమావేశంలో భారతీయ యువమోర్చా నాయకులు సాయి, రాకేష్, గోపి, నిఖిల్ పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్‌ను సద్వినియోగం చేసుకోండి

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



సంచలనాత్మక హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తిగా తీసుకొని తెలంగాణ యువకులలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీసి దిశగా రాష్ట్ర వ్యాప్తంగా రాజీవ్ గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని టీ -పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం మండలకేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఆన్‌లైన్ పరీక్ష జూన్ 2న ఉదయం పది గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా యువతి యువకులు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ లింక్‌ను పొందడానికి 7661899899 నెంబర్‌కు మిస్ కాల్ ఇవ్వాలన్నారు. నియోజక వర్గాల వారీగా ఈ పోటీలలో గెలుపొందిన యువతీ, యువకులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనే యువతి, యువకులు వయస్సు 16 నుంచి 35 సంవత్సరాలలోపు అర్హులని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు ముఖాడే ఉత్తం, మార్కెట్ కమిటీ చైర్మన్ సోమానే వెంకటరావు, నాయకులు ఎండి జహీర్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగిన సప్త కార్యక్రమం

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



తలమడుగు మండల కేంద్రంలో ఏడు రోజుల పాటు సప్త కార్యక్రమాన్ని సీనియర్ పీరమిడ్ మాస్టర్ సునీత వెంకట్ నిర్వహించారు. గురువారం ఏడు రోజుల పాటు నిర్వహించిన సప్త కార్యక్రమంలో చివరి రోజు కావడంతో సునీత మాట్లాడారు. సప్తలతోనే ధ్యానం, జ్ఞాన ప్రచారం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక ఆత్మజ్ఞాన సదస్సు ఏడు రోజుల పాటు కార్యక్రమాన్ని చేపడితే మనసు ప్రశాంతంగా ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరి శ్వాస మీద ధ్యాస ధ్యానం గురించి వివరించేందుకు ప్రతి గ్రామంలో ప్రతిఇంట్లో ఏడు రోజుల సప్త కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ రమాకాంత్, సీనియర్ మాస్టర్ మహేందర్ యాదవ్, సీనియర్ మాస్టర్ సంతోష్, ధ్యాన మందిర కమిటీ ఉపాధ్యక్షులు అశోక్, ప్రధాన కార్యదర్శి సునీతారెడ్డి, ఇందిరమ్మ రాధమ్మ, రాకేష్, గోదావరి, మీనాక్షి పాల్గొన్నారు.

## అందుబాటులో జీలుగు విత్తనాలు

ఎలిగేడు,ప్రభాతవార్త :

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎలిగేడు,ధూళికట్ట సహకార సంఘం సెంటర్లలో సబ్సిడీ జీలుగు విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి ఉమాపతి తెలిపారు. ఒక్కో 30 కిలోలు ఉంటుందని సబ్సిడీ ధర 843 రూపాయలు చెల్లించాలని కావాల్సిన రైతులు తమ వ్యవసాయ పట్టాదార్ పాస్ బుక్కు జిరాక్స్,ఆధార్ కార్డులతో సహకార కేంద్రాల్లో సంప్రదించాలని కోరారు.

## ఎన్ఎంఎంఎస్ నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్‌కు ఎంపిక

నేరడిగొండ, ప్రభాతవార్త:



ప్రతి సంవత్సరం దేశ వ్యాప్తంగా 8వ తరగతి విద్యార్థులకు నిర్వహించే ఎన్ఎంఎంఎస్ పరీక్షలు (2022-23) జడ్పీహెచ్ఎస్ నేరడిగొండ విద్యార్థిని సోలంకి ప్రియాంక నాలుగు సంవత్సరాలు స్కాలర్‌షిప్‌కు ఎంపిక కావడం జరిగింది. ప్రతి సంవత్సరం రూ.12వేల రూపాయల చొప్పున సోలంకి ప్రియాంకకు స్కాలర్‌షిప్ రూపంలో వస్తుందని తెలిపారు. ఎంపికైన విద్యార్థిని ఎంఈఓ భూమారెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - ఉట్నూర్ మండల ఎంపీపీ పంద్రా జైవంతరావు

ఉట్నూర్, ప్రభాతవార్త:



ఎండల తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా ఉట్నూర్ మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఉట్నూర్ ఎంపీపీ పంద్రా జైవంతురావు కోరారు. గురువారం ఉదయం ఆయన మాట్లాడారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఎండల తీవ్రత అంతకంతకు పెరుగుతుందని తెలిపారు. ఎండల తీరును దృష్టిలో పెట్టుకొని అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటికి రావద్దని ఆయన సూచించారు. ఎండలో పని చేసే వారు గొడుగు కానీ, టోపీలు గానీ ధరించి ఓఆర్ఎస్ ప్యాకెట్లు వెంటబెట్టుకొని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

## అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పది

నస్పూర్, ప్రభాతవార్త



అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పదని ఎరాంపూర్ జియం సంజీవ రెడ్డి తెలిపారు. గురువారం వృత్తి శిక్షణ కేంద్రంలో శిక్షణ తీసుకుంటున్న ఉద్యోగులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొని మాట్లాడుతూ సింగరేణి సంస్థ యువ కిరణాలతో కళకళలాడుతుందన్నారు. శ్రీరాంపూర్ ఏరియాలో ఈ సంవత్సరం 16 రక్తదాన శిబిరాలు నిర్వహించి, 676 యూనిట్ల రకతం రెడ్ క్రాస్ సొసైటి వారికి అందించామన్నారు. ఈ కార్యక్రమంలో డివైజియం ఎవిటిసి రాజేంద్రప్రసాద్, డివైసిఎంవో డాక్టర్ రమేష్ బాబు, డాక్టర్ లోకనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### -సింగరేణి భవిష్యత్తు నూతన ఉద్యోగులపై ఉంది

సింగరేణి భవిష్యత్తు నూతన ఉద్యోగుల పై ఉందని శ్రీరాంపూర్ జియం సంజీవ రెడ్డి తెలిపారు. గురువారం సాయంత్రం కారుణ్య నియామక పత్రాలు అందించి మాట్లాడుతూ, గైర్హాజారు కాకుండా క్రమశిక్షణతో ఉద్యోగం చేస్తూ సింగరేణి లాభాల బాటలో తీసుకురావడానికి కృషి చేయాలన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ కార్యవర్గ మీటింగ్‌లో కోరుట్ల నేతలు

కోరుట్ల, ప్రభాతవార్త



హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో జరిగిన కాంగ్రెస్‌పార్టీ బీసీ సెల్ రాష్ట్ర కార్యవర్గ మీటింగ్‌లో జిల్లా జిల్లా బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గడ్డం వెంకటేష్‌గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు న్యాయం జరుగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న బీసీ వ్యతిరేక విధానాలకు ఖండిస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో టీపీసీసీ ఆధ్వర్యంలో బీసీ డిక్లరేషన్ ప్రకటిస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు నూతి శ్రీకాంత్, ఏఐసీసీ కార్యదర్శి రోహిత్‌చౌదరి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్, ఉపాధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, మాజీ ఎంపీ అంజన్‌కుమార్‌పాల్గొన్నారు.

## అడ్మిషన్స్ పెంచడానికి ఉపన్యాసకులు ప్రచారం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభ్వు జూనియర్ కళాశాలలు బలోపేతం చేయడంలో భాగంగా ప్రవేశాలు పెంచడానికి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాల అధ్యాపకులు గతం వారం రోజులుగా విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల్లో విద్య నభ్యసిస్తే పాఠ్య పుస్తకాలు, బేసిక్ లర్నింగ్ మెటిరియల్స్ అందజేస్తున్నామన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ ఎంపీసీ చదివిన విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్యను ఉచితంగా ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జిందం రాజేష్, సంతోష్, శ్రీనివాస్, వంశీకృష్ణ, ప్రశాంత్, సాయికృష్ణ, శిరీష్, సుబ్రహ్మణ్యం, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి రూ.50వేల ఆర్థికసాయం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త



మండలం లోని ధర్మారం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయానికి రూ. 50వేలను గ్రామానికి చెందిన నూతన వధూ వరులు కోగూరి రాణి- అనీల్ కుమార్‌లు ఆర్థిక సాయం చేశారు. గ్రామానికి చెందిన మార్గం అంజన్న-రాధ కుమార్తెకు ఇటీవల వివాహ అయిన నూతన వధూవరులు రాణి-అనీల్‌కుమార్ ఆర్థికసాయం చేయగా ఆలయ కమిటీ సభ్యులు రంజిత్‌రెడ్డి, సాగర్, లింగారెడ్డి, శ్రీనులు అభినందించారు.

# కొనుగోలు కేంద్రాలు సందర్శించిన బిజెపి నాయకులు

జగిత్యాల,ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్, ధర్మారం గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలని పరిశీలించిన జగిత్యాల బిజెపి నాయ కులు పన్నాల తిరుపతిరెడ్డి. కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి అక్కడ ఉన్న రైతులను పరిస్థితిపై వాకాపు చేయగా అక్కడున్న రైతులు కొనుగోలు కేంద్రంలో ధాన్యం శుద్ధిచేసిన ఒక సంచిలో 41 కిలోలతో తూకం వేసి మిల్లులకు పంపిస్తూ ఉండగా స్థానిక కొనుగోలు కేంద్రాలలో రైతులు ధాన్యం పట్టి నిబంధనలు ప్రకారం పంపిస్తున్న రైస్ మిల్ యాజమాన్యం ధాన్యం తూర్పార పట్టి పంపిస్తే 41 కిలోలకి దించుకంటూ అని కొన్ని చోట్ల ధాన్యాన్ని దించుకోగా గత కొద్దిరోజుల నుండి 43 కిలోల తూకం వేస్తేనే ధాన్యాన్ని దించుకుంటాం అని స్పష్టం చేయడంతో రైతులు చాలా నిరాశగా ఉన్నారు. రైస్ మిల్లర్ల దోపిడి అరికట్టడానికి బిజెపి నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి రైతులతో అప్పటికప్పుడే సంబంధిత, ఆఫీసర్లకు ఫోన్‌చేసి సమస్యని చెప్పగా సానుకూలంగా స్పందించి శుద్ధిచేసిన ధాన్యాన్ని 41 కెజీ తూకం వేసి పంపించాలని ఐకెపి వాళ్లకి చెప్పడం జరిగింది. మళ్లీ ఇలా పునరావృతం అవుతే రేపు పెద్దఎత్తున రైతులు అందరం రోడెక్కి పెద్ద ఎత్తున నిరసన తెలుపుతామని నిర్ణయించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పన్నాల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ క్వింటాళ్లకు తరుగు పేరుతో 5 నుంచి 7 కిలోల అదనంగా తరుగు తీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులందరూ ఐక్యంగా ఉంటూ ప్రతి గింజ మిల్లులకు చేరేవరకు ఏకతాటిపై ఉండి, రైస్ మిల్లర్ల దోపిడి నుండి రైతులను కాపాడు తామన్నారు. కలెక్టర్‌కు వినతి పత్రాలు ఇస్తే సాక్షాలు కావాలని, సజావుగా కొనుగోలు జరుగుతూనే అని చెప్పే వారికి రైతుల సమస్య కనబడడం లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణి, జగిత్యాల రూరల్ మండల అధ్యక్షులు నలువాల తిరుపతి, రూరల్ వైస్ ప్రెసిడెంట్ కొలగాని నరేష్, కిసాన్ మోర్చా రూరల్ ఉపాధ్యాక్షుడు శెట్టి రవి, ఓబిసి మోర్చా జనరల్ సెక్రెటరీ అరిగేలా శ్రీకాంత్, గ్రామ రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా అసాంఘిక చర్యలకు కఠినంగా అడ్డుకట్ట

ఆదిలాబాద్, ప్రభాతవార్త:




గురువారం స్థానిక పోలీసు హెడ్ క్వార్టర్స్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన నెల వారీ నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ల అధికారులు సర్కిల్ అధికారులు సబ్ డివిజన్ అధికారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రతి ఒక్క గ్రామాన్ని ప్రతి వారం స్థానిక ఎస్‌హెచ్ లేదా సబ్ డివిజన్ అధికారి సందర్శిస్తూ ఉండాలని, జిల్లాలోని జాతీయ రహదారి అంతా సీసీటీవీ నిఘాలో వచ్చే విధంగా ప్రధానమైన కూడళ్ల వద్ద సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా అసాంఘిక కార్యకలాపాలను నిర్వహిస్తున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటూ వాటిని పూర్తి స్థాయిలో నిరోధించేలా కృషి చేయాలని తెలిపారు. వచ్చే నెల 10 తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను సమిష్టిగా కృషి చేసి విజయవంతం చేయాలని సూచించారు. అదేవిధంగా పట్టణంలో దొంగలను పట్టుకున్న పట్టణ పోలీసులకు నగదు రివార్డును అందజేసి అభినందించారు. ఈకార్యక్రమంలో డీఎస్పీలు వి ఉమేందర్, సీహెచ్ నాగేందర్ పి. శ్రీనివాస్ సీఐలు, ఎస్సైపాల్గొన్నారు.

## జిల్లాలోని ప్రాజెక్టుల మరమ్మత్తులపై అలసత్వం వహించవద్దు

**- జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి**

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లాలో గల కడెం ప్రాజెక్టు, స్వర్ణ ప్రాజెక్టులకు సంబం ధించి మరమ్మత్తు పనులపై సంబ ంధిత అధికారులు వెంటనే పూర్తి చేయాలని, అలసత్వం వహించ వద్దని జిల్లా కలెక్టర్ వరు ణ్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ సందర్బంగా కలెక్టర్ వరుణ్‌రెడ్డి అధికారులతో మాట్లాడుతూ పలు ప్రాజెక్టుల నీటి నిల్వల సామర్థ్యం, ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో, డెడ్‌స్టోరేజీ గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టు మరమ్మత్తు పనులలో అలసత్వం వహించవద్దని, రానున్నది వర్షాకాలం కావున ప్రారంభం ముందే ప్రతీ ప్రాజెక్టు మరమ్మత్తు పనులు పూర్తికావాలని సంబంధిత అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట సంబంధిత ఆయాశాఖల అధికారులు ఉన్నారు.

## చట్ట వ్యతిరేక మత్తు పదార్థాలను విక్రయిస్తే కఠిన చర్యలు


ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ప్రభాతవార్త :



చట్ట వ్యతిరేక మత్తు పదార్థాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పి సురేష్‌కుమార్ హెచ్చరించారు. గురువారం గురువారం జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో జిల్లా ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ జ్యోతి కిరణ్‌తో కలిసి నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. చట్ట వ్యతిరేక మత్తు పదార్థాలైన గుడుంబా, దేశీదారు వాడిన, విక్రయించిన కఠిన చర్యలు తప్పవని సూచించారు. ఈ నిషేధిత మత్తు పదార్థాల నిర్మూలన కోసం పోలీసు, ఎక్సైజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని, వీటిని నిర్మూలనకు జిల్లాలో రెండు టీంలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలకు ఎలాంటి సమాచారం ఉన్న పోలీస్, ఎక్సైజ్ శాఖ అధికారులకు తెలుపవచ్చు అన్నారు. జిల్లాలో రైల్వే స్టేషన్, బస్టాండ్లు, గ్రామాల్లో రెక్కి నిర్వహించాలని సూచించారు. జిల్లాలో మత్తు పదార్థాలను ప్రోత్సహించే వారిని ఉపేక్షించేది లేదని, వారు ఏ స్థాయి వారైనా చట్టరిత్యా చర్యలు తప్పవని తెలిపారు. ఈ కార్యక్రకమంలో ఆసిఫాబాద్ డిఎస్పి శ్రీనివాస్, కాగజ్‌నగర్ డిఎస్పి కరుణాకర్, టాక్స్‌ఫోర్స్ ఇన్స్‌స్పెక్టర్ సుధాకర్, సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ కరిముల్లఖాన్, డిసిఆర్‌బి ఇన్‌స్పెక్టర్ పవన్‌కుమార్, ఆసిఫాబాద్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ మోసిన్ అలీ, కాగజ్‌నగర్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ విలాస్ కుమార్, ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ సర్కిల్‌లోని ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

## అనంతపేట్ గ్రామ చెరువుని పరిశీలించిన జిల్లా కలెక్టర్

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :



నిర్మల్ మండలంలోని అనంతపేట్ గ్రామంలో గల చెరువుని గురువారం రోజు జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. మిషన్‌లైఫ్ కార్యక్రమంలో భాగంగా నిర్మల్ రూరల్ మండలం అనంతపేట్ గ్రామ చెరువు వద్ద పరిశుభ్రత చేపట్టారు. అనంతరం ఉపాధిహామీ కూలీలతో మాట్లాడారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణ గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. వీటితోపాటు గ్రామంలోని పల్లె ప్రకృతివనం, నర్సరీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నేరెళ్ల అశోక్, విజయ, గ్రామ పెద్ద మనుషులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీపై జీలుగు విత్తనాలు

**డిండి, మే 18, ప్రభాతవార్త**

వ్యవసాయశాఖ ద్వారా సబ్సిడీ పైన జిలుగ విత్తనాలు(30 కేజీల బస్త రూ.842.70) కట్టంగూర్ మండలంలో అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయాధికారిణి హేమలత వెల్లడించారు. ఈమేరకు ఆమె వివరాలను వెల్లడిస్తూ గురువారం నుంచి డిండి పిఎసిఎస్ కార్యాయలంలో అందుబాటులో ఉంటాయని, కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విత్తనాలు కావలసిన రైతులు తమ వ్యవసాయ భూమి పట్టా పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్‌తో సంప్రదించాలని ఎఓ రైతులకు సూచించారు.

## మోడల్ స్కూల్లో ప్రారంభమైన ఇంటర్ అడ్మిషన్లు

**శాలిగౌరారం 18 ప్రభాతవార్త**

వల్లాల మోడల్ స్కూల్లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమయ్యాయని పాఠశాల ప్రిన్సిపాల్ రాగిణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వల్లాల మోడల్ స్కూల్లో ఎంపిసి, బైపిసి, ఎంఈసి, సిఈసి గ్రూపులు ఉన్నాయని ఒక్కో గ్రూపులో 40 సీట్లు ఉంటాయని తెలిపారు. 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఈ నెల 25 వరకు మోడల్ స్కూల్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తులు చేసిన తర్వాత అట్టి దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డు, ఎస్ఎస్‌సి మెమో, కులం సర్టిఫికెట్, పాస్ ఫోటోలు తీసుకుని కళాశాలలో అందజేయాలని ప్రిన్సిపాల్ తెలిపారు. మరిన్ని వివరాలకు పాఠశాల ప్రిన్సిపాల్ నెంబర్ 9397320844 కు సంప్రదించాలని కోరారు.

## ఎస్ఐ కొట్టినందుకు పోలీస్‌స్టేషన్‌లో వ్యక్తి ఆత్మహత్యయత్నం

**తిరుమలగిరి 18 ప్రభాతవార్త**



భూ వివాదంలో పోలీస్‌స్టేషన్‌కు వెళ్లిన వ్యక్తిని ఎస్ఐ శివకుమార్ తీవ్రంగా కొట్టడంతో మనస్తాసం చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన తిరుమలగిరి పోలీస్‌స్టేషన్‌లో గురువారం చోటు చేసుకుంది. బాధితుడు బానోత్ నాగయ్య తెలిపిన వివరాల ప్రకారం తన తండ్రి రామచంద్రు పేరుతో ఉన్న భూమిని తన తమ్ముడు ఇతరులకు అమ్మాడు. తనకు తెలియకుండా భూమిని ఏలా అమ్మారని భూమికి సంబంధించిన డబ్బులు తన వాటాగా రాలేదని భూమికి అడ్డు పడ్డానని కొనుగోలు చేసిన వ్యక్తి పోలీస్‌స్టేషన్‌లో తనపై ఫిర్యాదు చేశారని తెలిపారు. ఎస్ఐ శివకుమార్ పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి బూతులు తిట్టి తీవ్రంగా కొట్టడంతో మనస్తాపం చెంది స్టేషన్ నుండి బయటకు వెళ్లి పురుగుల మందు తెచ్చుకోని తాగబోయానని అక్కడ ఉన్నవాళ్లు అడ్డుకున్నారని తెలిపారు. తనకు ఏమి జరిగిన ఎస్ఐ బాధ్యత వహించాలని చెప్పారు. ఈ విషయంపై ఎస్ఐని ఫోన్‌లో వివరణ కోరగా స్పందించలేదు.

## బైకు అదుపుతప్పి ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

**పెద్దవూర, మే 18 ప్రభాతవార్త:**

బైకు అదుపుతప్పి ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర, పల్నాడు జిల్లా, అచ్చంపేట మండలం, పెద్దపాలెం గ్రామానికి చెందిన షేక్ లాల్‌సాహెబ్(50) అను అతను 45రోజుల క్రితం భార్య పిల్లలతో కలిసి పెద్దవూర వచ్చినాడు. పెద్దవూర గ్రామశివారులో తాత్కలిక నివాసం ఏర్పాటు చేసుకుని అక్కడ పట్టాలు కిరాయికి ఇచ్చుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. బుధవారం రోజున సాయంత్రం తన యొక్క యునికాన్ మోటార్ సైకిల్‌పై నిడమనూర్ మండలంలోని పార్వతీపురంకు వెళ్లినాడు. అక్కడ పని చూసుకుని ఒక ఇనుప మంచంను తన యొక్క బండిపై తీసుకుని పెద్దవూరకు వస్తుండగా రాత్రిపూట కొత్తగూడెం గ్రామశివారులోకి వచ్చేసరికి అతని బండి అదుపు తప్పి ప్రమాదవశాత్తు రోడ్డు పక్కన గల కాలువలో పడిపోవడం వల్ల అతను చనిపోవడం జరిగింది. మృతుడికి ముగ్గురు అమ్మాయిలు, ఒక అబ్బాయి సంతానం కలరు. మృతుడి భార్య ద్రాక్షబి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాపు చేస్తున్నట్లు ఎస్ఐ పరమేష్ తెలిపారు.

# కొలతలతో సంబంధం లేకుండా కూలి చెల్లించాలి

**శాలిగౌరారం 18 ప్రభాతవార్త**

ఉపాధిహామీలో పనిచేస్తున్న కార్మికులకు చట్ట ప్రకారం కొలతలతో సంబంధం లేకుండా వేతనాలు చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వారీ ఐలయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని ఇటుకలపహాడ్ గ్రామంలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను పరిశీలించి కార్మికుల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ వామపక్షాలు వ్యవసాయ కార్మిక సంఘాలు అనేక సంవత్సరాలు పోరాటాలు చేయడం మూలంగా యుపిఏ ప్రభుత్వం ఉపాధిహామీ చట్టాన్ని కమ్యూనిస్టుల ఒత్తిడితో తీసుకరావడం జరిగిందన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన రూ.272 కొలతలతో సంబంధం లేకుండా ఇవ్వాలని కోరారు. పని చూపించని ఎడల నిరుద్యోగ భృతి ఇవ్వాలని చట్టంలో ఉన్న దాన్ని అమలు చేయాలని ప్రమాద భీమా ఐదు లక్షల రూపాయలు చెల్లించి ప్రమాదంలో చనిపోతే రూ.25 లక్షల ఎక్స్‌గ్రేసియా ఇవ్వాలని ఉచిత వైద్యం



అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు, మండల కార్యదర్శి బుచ్చిరాములు, గ్రామ అధ్యక్షులు మమత, కార్యదర్శి యాదగిరి, నాయకులు మంగమ్మ, సత్తయ్య, ఎల్లమ్మ, నాగరాజు, సాయికుమార్, సుదర్శన్, అవనిజ, భిక్షపతి, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## యువతకు క్రీడలతో మానసిక వికాసం

### ఎంపిపి జెల్లా, జడ్పీటిసి బలరామ్

**కట్టంగూర్, మే 18 ప్రభాతవార్త**

యువతకు క్రీడల ద్వారా ఆరోగ్యంతోపాటు మానసిక వికాసం కలుగుతుందని ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, జడ్పీటిసి తరాల బలరామ్ పేర్కొన్నారు. గత మూడు రోజులుగా మండలకేంద్రంలో జరుగుతున్న సిఎం కప్ మండలస్థాయి పోటీలలో గెలుపొందిన విజేతలకు గురువారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో బహుమతులను అందజేశారు. ఈసందర్భంగా ఎంపిపి, జడ్పీటిసిలు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వం సిఎం కప్ ద్వారా గ్రామీణ, మండల, జిల్లా, రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహిస్తుందన్నారు. నేటి యువత చరవాణిలకు అలవాటు పడి ఇంటి నుంచి బయటకు రాకుండా బహిరంగ క్రీడా మైదానాలకు దూరం అవుతున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం గెలుపొందిన విజేతలకు ప్రశంసాపత్రాలను అందజేశారు. మండలస్థాయిలో గెలుపొందిన జట్లను జిల్లా స్థాయిలో పోటీలకు పంపుతామన్నారు. ఈకార్యక్రమంలో



ఎంపిడిఓ పోరెండ్ల సునీత, మండల తహశీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపిపి గడుసు కోటిరెడ్డి, ఎంపిఓ మహ్మద్ అథర్ ఫర్వేజ్, పిడి విజయ్‌కుమార్, ఎపిఓ కడియం రాంమోహన్, బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, ఉపాధ్యక్షులు బొల్లెద్దు యాదయ్య, గద్దపాటి దానయ్య, అంతటి శ్రీను, మేకల రమేష్, పులిగిల్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే పిడి యాక్టు నమోదు చేస్తాం

**కొండమల్లేపల్లి, మే 18 ప్రభాతవార్త**

నకిలీ విత్తనాలు, ఎరువులు, నాసిరకం పురుగు మందులు అమ్ముతూ రైతులను మోసం చేసే వారిపై క్రిమినల్ కేసులు పెట్టి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ వీరబాబు హెచ్చరించారు. గురువారం నల్లగొండ జిల్లా ఎస్పి ఆదేశాలనుసారం వ్యవసాయ అధికారులతో కలిసి మండల కేంద్రంలోని పలు ఫర్టిలైజర్ షాపులను తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు లైసెన్స్ ఉన్న డీలర్ల వద్ద ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేయాలని అన్నారు. నకిలీ విత్తనాలు సరఫరా, నాసిరకం ఎరువులు కొనుగోలు విక్రయంపై కఠినంగా వ్యవహరిస్తున్నట్లు ఆయన తెలిపారు. రైతులు నష్టపోకుండా వ్యవసాయ అధికారులు ధ్రువీకరించి విత్తనాలు కొనాలని, వ్యాపారస్తుల నుంచి తీసుకున్న బిల్లులు కూడా జాగ్రత్తగా ఉంచుకోవాలని సూచించారు. ఫర్టిలైజర్ షాపు లైసెన్సు లేకుండా విత్తనాలు అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు కూడా తక్కువ రేటుకు వస్తున్నాయని గుర్తు





తెలియని వ్యక్తుల నుంచి ఎటువంటి విత్తనాలు కొనవద్దని సూచించారు. ఎవరైనా కల్తీవిత్తనాలు విక్రయించినట్లు తమ దృష్టికి వస్తే వారిపై కఠిన చర్యలు తీసుకొని పిడి యాక్టు నమోదు చేస్తామన్నారు. ఆయన వెంట ఏఈవో సురేష్, పోలీస్ సిబ్బంది సంహాద్రి తదితరులు పాల్గొన్నారు.

## అధికలోడ్ టిప్పర్లతో గుంతలమయంగా రోడ్లు

**చండూరు,18మే,ప్రభాతవార్త:**

చండూరు మండలంలోని దోనిపాముల గ్రామంలో టిప్పర్లు అధికలోడ్‌తో ప్రయాణించడంతో రోడ్లు డాంబర్, కంకరపోయి గుంతలమయంగా మారిపోయాయి. ప్రతి రోజు రాత్రి సమయంలో మట్టి టిప్పర్లు నడుస్తుండటంతో రోడ్డు కంకర తేలి గుంతలు ఏర్పడి ద్విచక్రవాహనదారులు ప్రమాదాల




బారిన పడుతున్నారు. అదేవిదంగా గ్రామస్తులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ దారివెంట వెళ్లడం కష్టంగా ఉందని గ్రామస్తులు ఆవేధన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని పట్టించుకునే నాథుడే లేదని వాపోయారు. సంబందిత అధికారులు వెంటనే తగిన చర్యలు చేపట్టి వాహనదారులను ప్రమాదాలనుండి కాపాడాలని, తమ ఇబ్బందులను తొలగించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## మరోసారి మానవత్వం చాటుకున్న ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**శాలిగౌరారం 18 ప్రభాతవార్త**

భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మరోసారి మానవ త్వాన్ని చాటుకున్నారు. గురు వారం హైదరాబాదులోని తన నివాసంలో శాలిగౌరారం మండలం అడ్లూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు బోడ



వినోద్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్లు పోగొట్టుకున్నాడు. విషయం తెలుసుకోని కోమటిరెడ్డి వెంకటరెడ్డి కుటుంబానికి రూ.50,000 ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో భూపతి అంజయ్య, విజయ్, దానయ్య, శంకర్, భాస్కర్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# భానుడి భగభగ... చిరు వ్యాపారులు విలవిల

## - వేడి గాలులతో సతమతమవుతున్న ప్రజలు





నేరేడుచర్లటౌన్ మే 18 ప్రభాతవార్త

గతంలో ఎన న్నడు లేనివిధంగా భానుడి ప్రతాపానికి వేడి గాలులకు ప్రజలు సతమతమవుతున్నారు. రాత్రి సమయంలో కూడా వేడి తగ్గకపోవడంతో రాత్రి, పగలు ఉక్కపోతతో తల్లడిల్లుతున్నారు. తాగునీరు, వివిధ అవసరాలకు ఉపయోగించే నీరు, రాత్రి, పగలు వేడిగా ఉంటున్నాయి. రిక్షా కార్మికులు, చిరువ్యాపారులు, తోపుడుబండ్ల వ్యాపారులు, వీధివ్యాపారులు తీవ్రమైన ఎండకు, వేడిగాలులకు విలవిలలాడిపోతున్నారు. ఉదయంనుండే వేడితో కూడినవాతావరణం, ఉక్కపోత ఉండటంతో ప్రజలు తట్టుకోలేకపోతున్నారు. చిరువ్యాపారులు, కూలీలు, హమాలీ వర్కర్లు రోజులో తమకువచ్చిన ఆదాయం శీతల పానీయాలకే వెచ్చించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలే వ్యాపారాలు సరిగా లేక ఇబ్బంది పడుతుండగా ఎండవేడిమికి వినియోగదారులు రాకపోవడంతో దుకాణాలు వెలవెలపోతున్నాయి. ఒకవైపు ఎండవేడిమికి, మరొకవైపు వినియోగదారుల రాక, మధ్యాహ్న సమయంలో దుకాణంలో కూర్చోలేక పోతున్నామని పలువురు దుకాణదారులు వాపోయారు. రోహిణి కార్తె ప్రవేశించకముందే గతంలోఎన న్నడు లేనివిధంగా ఎండ వేడిమి ఉందని, రోహిణి ప్రవేశం తర్వాత ఇంకా ఎలా ఉంటుందోనని ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. శీతలపానీయాల దుకాణాలు, కొబ్బరిబోండాల విక్రయ దుకాణాలు మాత్రం సందడిగా కనిపిస్తునా న్నయి.

# క్రీడా పోటీల ద్వారా నైపుణ్యం పెంపొందుతుంది

నేరేడుచర్లటౌన్ మే 18 ప్రభాతవార్త

క్రీడా పోటీల ద్వారానే క్రీడాకారుల్లో నైపుణ్యం పెంపొందుతుందని జడ్పిటిసి రాపోలు నర్సయ్య, మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ చల్లా శ్రీలతారెడ్డి, వైస్ఎంపిపి తాళ్లూరి లక్ష్మినారాయణలు అన్నారు. నేరేడుచర్లలో గత మూడురోజులుగా నిర్వహించిన మండలస్థాయి సిఎం కప్ క్రీడాపోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు గురువారం సాయంత్రం స్థా నిక మండలపరిషత్ ఆవరణలో బహుమతుల ప్రదానం, సర్టిఫికెట్లు అందజేసిన సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్స హించేందుకు ప్రభుత్వం సిఎం కప్ క్రీడాపోటీలను నిర్వహించిందన్నారు. మండల స్థాయి పోటీలలో నైపుణ్యం ప్రదర్శించి గెలుపొందిన క్రీడాకారులు జిల్లా, రాష్ట్ర స్థాయిలో కూడా ఉత్తమ క్రీడా ప్రదర్శన ప్రదర్శించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శంకరయ్య, మున్సిపల్ కమీషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లు, ఎస్ఐ నవీన్‌కుమార్, మండల విద్యాధికారి చత్రునాయక్, గ్రంధాలయ అభివృద్ధి కమిటిచైర్మన్



గుర్రం మార్కండేయ, బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి పెదసైదులు, ఎంపివో విజయకుమారి, సహకార సంఘం చైర్మన్ శాఖమూరి శ్రీకాంత్, సర్పంచ్‌లు పల్లెపంగు నాగరాజు, తాటికొండ అమృతారెడ్డి, వివిధ గ్రామాల సర ్పంచ్‌లు, ఎంపిటిసిలు, మండల పరిషత్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, పీఈటిలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శపాఠశాలలో ఇంటర్ అడ్మిషన్లకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోండి

గరిడేపల్లి, మే 18, ప్రభాతవార్త

మండలంలోని గడ్డిపల్లి ఆదర్శ పాఠశాల, కళాశాలలో ఈనెల 25వరకు ఇంటర్ ప్రథమ సంవత్సరంకోసం దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్స్‌పాల్ ఐతరాజు సుధాకర్ గురువారం తెలిపారు. విద్యార్థులు అడ్మిషన్ అవసరమైనవారుడబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.తెలంగాణమోడల్ స్కూల్స్.కామ్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరా రు. ఇంటర్ ప్రథమసంవత్సరంలో ఎంపిసి,బైపిసి,ఎంఇసి, సిఇసిలకు సంబంధించి ప్రతి గ్రూప్‌లో 40 సీట్ల చొప్పున మొత్తం 160 సీట్లు ఉన్నాయని తెలిపారు. పదవతరగతి లో వచ్చిన మార్కుల ఆధారంగా ఎంపిక ప్ర క్రియ ఉంటుందని ఈఅవకాశాన్ని విద్యార్థులందరు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.

# రైస్ మిల్లర్ల దోపిడిని అరికట్టాలి

బీబీనగర్, మే 18 ప్రభాతవార్త



అప్పులు చేసి ఆరుకాలం కష్టపడి పండించిన పంటను మార్కెట్లోకి తీసుకెళ్లి తూకం వేయించి వచ్చే డబ్బులతో అప్పులు తీర్చుకుందాం అనుకున్న రైతుల కంట్లో కారం చల్లే విధంగా రైస్ మిల్లర్లు దోపిడికి పాల్పడుతున్నారని, వెంటనే అధికారులు, ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకుని రైతులకు న్యాయం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేశం, మండల కార్యదర్శి బండారు శ్రీరాములు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక గూడూరు గ్రామంలో పిఎసిఎస్‌ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు సందరి ్శంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో రైస్ మిల్లర్ల దోపి బాగా పెరిగిపోయిందన్నారు. ధాన్యం రంగు మారిందని, బియ్యం శాతం తక్కువ ఉందని, తేమ శాతం అధికంగా ఉందని కుంటి సాకులు చెబుతూ రైతులను నిలువుదోపిడి చేస్తున్నారన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన తూకం కాకుండా రెండు, నుంచి మూడు కిలోల వరకు మోసం చేస్తూ తూకాలు వేస్తున్నారన్నారు. ఈ విషయంపై వెంటనే ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు స్పందించిన రైతులకు న్యాయం చేయాలన్నారు. గూడూరు సహకార సంఘం కొనుగోలు కేంద్రానికి గత పది రోజుల నుంచి లారీలు రావడం లేదన్నారు. ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా రైతులకు మిల్లర్లు మోసం చేస్తున్నారన్నార.సిపిఎం మండల నాయకులు ఎల్లంల సత్యనారాయణ, కిరణ్, రైతులు వనం సత్యనారాయణ, గడ్డం నరేందర్‌రెడ్డి, నరూరి రాజు, నోముల బాల్‌రెడ్డి, కుశంగుల కృష్ణ తదితరులున్నారు.

## విఓఏలసమస్యల్కుపరిష్కరించాలి




మిర్యాలగూడ రూరల్, మే 18 ప్రభాతవార్త

విఓఎల సమస్యలు పరిష్కరించాలని సిఐటియూ రాష్ట్ర నాయకులు డబ్బీకార్ మల్లేష్ అన్నారు. సమస్యల పరిష్కారం కోరుతూ గురువారం మిర్యాలగూడ పట్టణంలో ర్యాలీ నిర్వహించిన అనంతరం అర్డీఓ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామాల్లో మహిళా సమాఖ్యలకు రైతులకు సేవలు అందిస్తున్న విఓఎలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విఓఎ మండల అధ్యక్షులురాలు కప్పల లక్ష్మి, నాయకులు మల్లు గౌతమ్‌రెడ్డి, రాంమూర్తి, సత్యనారాయణ, రామారావు, నాగేశ్వర్‌రావు. విఓఎ సంఘం ఉపాధ్యక్షులు మట్టపల్లి చంద్రశేఖర్‌గౌడ్, కార్యదర్శి బంటు చంద్రకళ, కోశాధికారి భూణోతు జాన్, సుహాసిని, ప్రవీణ్, షౌరమ్మ, లక్ష్మణ్, నాగమణి, సైదమ్మ, సుజాత, ధైద

## నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

మిర్యాలగూడ క్రైం, మే 18 ప్రభాతవార్త



నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి పద్మ అన్నారు. గురువారం మిర్యాలగూడ పట్టణంలోని విజేత డిగ్రీ,పిజి కళాశాలలో ఏర్పాటు చేసిన జాబ్‌మేళాలను అమె ప్రారంభించారు. అనంతరం అమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్న కళాశాల ప్రిన్సిపల్ తెడ్ల ధనుంజయను అమె అభినందించారు. ఎంఎస్ఎన్ ల్యాబ్, పేటియం, ఎస్బిఐలైఫ్‌ల అధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన జాబ్‌మేళాకు 200లకు పైగా అభ్యర్థులు హాజరైనట్లు ప్రిన్సిపల్ ధనుంజయ తెలిపారు. తమ కళాశాలలో చదువుతో పాటు ఉపాధి అవకాశాలను చూపుతున్నట్లు పేర్కొన్నారు. ఎంపికైన వారికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పారా మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ బాలకృష్ణ, అయా కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం


మఠంపల్లి మే 18 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసిం హస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో గురువారం ప్ర త్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా ని ర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శిం చుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం ప్రారంభం

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:
రోటరీ క్లబ్ ఆఫ్ యాదగిరిగుట్ట, భువనగిరి సెంట్రల్ ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట పట్టణంలో క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని తాళ్ల రాజశేఖర్‌రెడ్డి రోటరీ గవర్నర్, లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి జి.గీతారెడ్డి యాదగిరిగుట్ట ప్రారంభించారు. ఈ సందర్భంగా తాళ్ల రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. మొదటి స్టేజిలో క్యాన్సర్‌ను గుర్తించిన యెడల తగ్గే అవకాశం ఉందని అన్నారు. గీతారెడ్డి మాట్లాడుతూ.. రూ.12 విలువ చేసే ఈ క్యాన్సర్ టెస్టును ఉచితంగా అందజేయడం సంతోషకరమని అన్నారు. ఈ సందర్భంగా 100 పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి సెంట్రల్ అధ్యక్షులు సద్ది వెంకట్‌రెడ్డి, యాదగిరిగుట్ట క్లబ్ అధ్యక్షులు దీకొండ వెంకటేష్, అసిస్టెంట్ గవర్నర్ గద్దం జ్ఞాన ప్రకాష్‌రెడ్డి, భువనగిరి సెంట్రల్ క్లబ్ కార్యదర్శి ఫకీర్ కొండల్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు దిడ్డి బాలాజీ, కొమ్మిడి రవీందర్‌రెడ్డి, రొటేరియన్స్ డాక్టర్ ఎడ్ల అనిల్‌రెడ్డి ఫిజీషియన్, డాక్టర్ ప్రశాంతి డీజీవో, డాక్టర్ పి.సుమంత్‌రెడ్డి, కంటి వైద్యులు



డాక్టర్ చెవ్వరాజ్‌కుమార్ ఫిజీషియన్, ఆర్కే హాస్పిటల్ సాధారణ కంటి పరీక్షలు చేశారు. ఈ శిబిరంలో కోశాధికారి ఎండి.అసీఫ్ మేమన్, క్లబ్ డైరెక్టర్స్ గుమ్మల మల్లేశం, బద్దం శ్రీనివాస్‌రెడ్డి, ఎస్పి ఉపేందర్‌రావు, భువనగిరి ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు ఐటికాల లావణ్య, ఇన్నర్ వీల్ క్లబ్ మాజీ అధ్యక్షురాలు సిహెచ్ జయశ్రీ, బండారు జయశ్రీ, యాదగిరిగుట్ట క్లబ్ సభ్యులు కైరంకొండ సుధీర్, వీకొండ జోగయ్య, దీకొండ వెంకటేష్, కైరం కొండ సుజాత, మల్లారెడ్డి క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యం దిగుమతులను వేగవంతం చేయాలి

హాలియా, ప్రభాతవార్త, మే 18:



మిల్లర్లు ధాన్యం దిగుమతులను వేగవంతంగా పూర్తి చేసి సహకరించాలని మిర్యాలగూడ ఆర్డీవో చెన్నయ్య అన్నారు. గురువారం హాలియాలోని వజ్రతేజ రైస్‌మిల్‌లో ధాన్యం దిగుమతులను పరిశీలించి అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లర్లు లారీల నుంచి వెంటనే దిగుమతి చేసుకున్నట్లైతే మళ్లా లారీలు కొనుగోలు కేంద్రాలకు వెళ్లాయని త్వరితంగా దిగుమతులు చేసుకోవాలన్నారు. మిర్యాలగూడ పరిధిలోని రైస్‌మిల్లర్లను కూడా ధాన్యం దిగుమతుల్లో నిర్లక్ష్యం వహించకుండా వారికి ఇచ్చిన కోటాను పూర్తి చేయాలన్నారు. వారి వెంట తహసీల్దార్ మంగా, మిల్లర్స్ జిల్లా అధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి తదితరులు ఉన్నారు.

## చెన్నకేశవ స్వామి పుణ నిర్మాణ పనులను పరిశీలించిన యాదాద్రి ప్రధాన స్థపతి

హాలియా, ప్రభాతవార్త, మే 18:



అనుముల మండలం పేరూరు గ్రామంలోని శ్రీ చెన్నకేశవ స్వామి పుణ నిర్మాణంలో భాగంగా అలయ రాతి కట్టుబడి పనులను గురువారం యాదాద్రి ప్రధాన స్థపతి శ్రీ సుందర్ రాజన్ పరిశీలించారు. ఈసందర్భంగి నిర్మాణ పనులను పరిశీలించి వివరాలను అలయ కమిటీ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు సీఏ అర్కపల్లి అంజనేయులు, అదిత్య అయ్యగారు, చిరంజీవి అదిత్య, యడవల్లి నాగరాజు, పసుల సోమయ్య, యడవల్లి శంకర్, పసుల పురుషోత్తం, తోట శేఖర్, గోపనబోయిన లింగయ్య, మనిమద్ది శంకర్, అర్కపల్లి శ్రీనివాస్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో బీటెక్ యువకుడు మృతి

చిలుకూరు, మే ప్రభాతవార్త ;
మండల పరిధిలోని సీతారామపూరం వద్ద కోదాడ-హుజూర్‌నగర్ రహదారిపై బుధవారం అర్ధరాత్రిసమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చిలుకూరుకు చెందిన పొందూరు ఉదయ్ (28) సీతారామపూరంలో ఉన్న తన మిత్రున్ని కలిసేందుకు బుధవారం రాత్రి 10గంటల సమయంలో సీతారామపూరం



వెళ్లాడు తిరిగి అర్ధరాత్రి సమయంలో చిలుకూరు వస్తుండగా గుర్తు తెలియని వాహనం అతని బైక్‌ని వెనుక నుండి డీ కొట్టడంతో ఉదయ్ ప్రమాద స్థలంలోనే మృతి చెందాడు. మృతుని బైక్‌పై ప్రయాణం చేస్తున్న మరో వ్యక్తికి తీవ్రగాయాలైనాయి. చికిత్స నిమిత్తం సూర్యాపేట ప్రభుత్వ హస్పటల్‌కు తరలించారు. మృతుడు బీటెక్ పూర్తి చేశాడు. ఉద్యోగ నిమిత్తం విదేశాలకు వెళ్లే సన్నాహాల్లో ఉన్నాడు. అతని మృతితో గ్రామంలో విషాధం నెలకొంది. మృతుని తండ్రి పిర్యాద్ మేరకు కేస్ నమోద్‌చేసినట్లు ఎస్ఐ శ్రీనివాసరావు తెలిపారు.

# బిఆర్ఎస్ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

సంస్థాన్‌నారాయణపురం, మే 18 ప్రభాతవార్త
ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి బిఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిలు అన్నారు. నారాయణపురం మండలంలో గురువారం బిఆర్ఎస్ మండల ఆత్మీయ సమ్మేళనం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షుతన నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ సంక్షేమ పథకాలను వివరించారు. రాష్ట్రంలో సిఎం కేసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ మూడో సారి సైతం వందకు పైగా సీట్లను సాధించి ప్రభుత్వం చేపట్టడం ఖాయమని మాజీ జెడ్పీటిసి బొల్ల శివశంకర్ అన్నారు. ఈ సమావేశంలో విజయ డైయిరీ చైర్మన్ సోమ భరత్‌కుమార్, గీత కార్పోరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్, జెడ్పీటిసి వీరమల్ల




భానుమతి వెంకటేశం, ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, మండల సర్పంచులు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ నాయకులు తదితరులున్నారు.

# ట్రిబుల్ ఆర్ రోడ్డును నిలిపివేయాలని కౌన్సిల్ సమావేశం తీర్మానం

## -హాజరైన ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి

భువనగిరి, ప్రభాతవార్త :



యాదాద్రి జిల్లాలోని భువనగిరి పరిసర ప్రాంతం నుండి వెళ్తున్న ఆర్ ఆర్ ఆర్ అలైన్మెంట్ మార్చాలని గత కొది నెలలుగా రాయగిరి గ్రామస్తులు ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించిన విషయం విధితమే. భువనగిరి పట్టణంలో మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి పర్యవేక్షణలో మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు అధ్యక్షతన ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఆర్ఆర్ఆర్ రోడ్డుకు పేద ప్రజలు భూములు, గతంలో నేషనల్ హైవేకు కాళేశ్వరం ప్రాజెక్టుకు యాదగిరిగుట్ట రోడ్డు విస్తరణలో భూములు కోల్పోయామని ఎమ్మెల్యేకు విన్నవించారు. ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి సూచనల మేరకు మున్సిపల్ సమావేశంలో ఆర్ఆర్ అలైన్మెంట్ మార్చాలని కోరుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## పల్లె రవికి శుభాకాంక్షలు తెలిపిన కృష్ణగౌడ్

వలిగొండ, ప్రభాతవార్త :
తెలంగాణ రాష్ట్ర కల్లు గీత (గౌడ) కార్పోరేషన్ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన పల్లె రవిని తన స్వగృహంలో గురువారం మాజీ సర్పంచ్ కాసుల కృష్ణ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కృష్ణ వెంట గంగాపురం కాటంరాజు గౌడ్, కాసుల మల్లేష్‌గౌడ్, కందుల తనేష్‌గౌడ్, పబ్బతి నరసింహగౌడ్, గంగాపురం జం గయ్యగౌడ్, కాసుల లక్ష్మణ్‌గౌడ్, గంగాపురం వెంకటేష్‌గౌడ్, బండి అశోక్‌గౌడ్, తదితరులు ఉన్నారు.



## అక్రమార్కుల నుండి మున్సిపల్ భూమిని కాపాడాలని మున్సిపల్‌కమీషనర్‌కు ఫిర్యాదు

భూధాన్‌పోచంపల్లి, ప్రభాత వార్త :



భూధాన్‌పోచంపల్లి మండలంలో మున్సిపల్‌కు చెందిన కోట్ల రూపాయల విలువ చేసే స్థలంను అక్రమ రిజిస్ట్రేషన్ చేసి అక్రమంగా అమ్ముకుని కోట్ల రూపాయలు దండుకున్న వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుని మున్సిపల్‌కు చెందిన భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవాలని మున్సిపల్ కమీషనర్ కార్యాలయం సిబ్బందికి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో లిఖితపూర్వకంగా వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయకులు మాట్లాడుతూ .. ఈ విషయమై మున్సిపల్ కమీషనర్ అందుబాటులో లేని కారణంగా మున్సిపల్ మేనేజర్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని, దీనిపై చర్యలు తీసుకోని పక్షంలో భారీ స్థాయిలో పోరాటం చేస్తామని మున్సిపల్ భూమి రిజిస్ట్రేషన్‌ను నిలుపుదల చేసి తిరిగి మున్సిపల్ అధికారులు స్వాధీనం చేసుకోవాలని కోరారు.

# విద్యుత్‌ఘాతంతో పాడిగేదె మృతి

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :
యాదాద్రిభువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కొరటికల్ గ్రామంలో గురువారం విద్యుత్‌ఘాతంతో కందటి దశరథకి చెందిన గేదె మృతిచెందింది. మృతిచెందిన గేదె విలువ రూ.60వేలు ఉంటుందని గేదె యజమాని సంబంధిత రైతు తెలియజేశారు. కావున గ్రామస్తులు రైతుకు నష్టపరిహారం అందించాల్సిందిగా కోరారు.



## ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలి

**కోదాడరూరల్ మే 18 ప్రభాతవార్త**

ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు వెలది పద్మావతిఅన్నారు. గురువారం మండలపరిధిలోని ద్వారకుంట గ్రామంలో ఉపాధి హామీ కూలీల సమస యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలు మాట్లాడుతూ పనికి వెళ్లాలంటే మూడు, నాలుగు కిలోమీటర్లు నడవాల్సి న పరిస్థితి ఏర్పడిందని, పనిదిగే సమయానికి విపరీతమైన ఎండవేడిమికి వడగాలులకు మహిళలు, వృద్ధులు ఇబ్బందిపడుతున్నారని ఎంత పని చేసినా వందరూపాయలు మాత్రమే పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తు_న్నారు. కనీసం ఓఆర్ఎస్ ప్యాకెట్లు, హెల్త్‌కిట్, మంచినీటి సౌకర్యం కలి ్పంచడం లేదని, ఒక్కపూట హాజరు మాత్రమే ఏర్పాటు చేయాలని, మస్టర్ విధానాన్ని తీసుకురావాలని ఆమె దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం వెలది పద్మా వతి మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు పనికి తగిన ప్రతిఫలం అందించాలని, మంచినీటి సౌకర్యం , ఎండ తగలకుండా ఉపశమనానికి టెంట్ సౌకర్యం, ఓఆర్ఎస్ ప్యాకెట్లు,పనిముట్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమా ండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో ఉపాధి హామీకూలీలు, మేట్లు సతీష్, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**చింతపల్లి(మిర్యాలగూడ రూరల్), మే 18 ప్రభాతవార్త**

తెలంగాణ ప్రభుత్వం వైద్యారోగ్యశాఖ అధ్వర్యంలో అందిస్తున్న ప్రభుత్వ వైద్య సేవలను పొందడంతో పాటు అశాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ భాణావత్ లలితాసక్రునాయక్ అన్నారు. మిర్యాలగూడ మండలంలోని చింతపల్లి గ్రామంలో అలగడప ప్రాథమిక అరోగ్యకేంద్రం అధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత చర్మవ్యాధుల వైద్య శిబిరాన్ని మండల వైద్యాధికారి, ఇంచార్జి డిపిఎంఓ మహమ్మద్ అనీఫ్‌తో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ప్రభుత్వం 108తో పాటు ఉచిత ప్రసవాల కొరకు ప్రభుత్వ అసుపత్రికి గర్భిణిలను తరలించేందుకు 102 సేవలను అందిస్తుందన్నారు. అదే విధంగా ప్రాథమిక అరోగ్య కేంద్రంలో మధుమేహం, అధిక రక్తపోటు తదితర దీర్ఘకాలిక వ్యాధులకు మందులు అందించడంతో పాటు, 64 రకాల ఉచిత వైద్య పరీక్షలను అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. చర్మవ్యాధులకు పరీక్ష నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామకార్యదర్శి మాధవరెడ్డి, సూపర్‌వైజర్లు విజయ, షరీన్, ఎఎన్ఎంలు అరుణ, వినోద, అశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సాయినాథుని పల్లకీసేవా ఉత్సవం

**మేళ్ళచెరువు మే 18 ప్రభాతవార్త**

స్థానిక శ్రీషిర్డీసాయిబాబా దేవాలయంలో గురువారం సందర్భంగా పల్లకిసేవల ఉత్స వము, హారతులు, పంచామృతాభిషేకములు, భజనలు, గుడిసేవలు, విశేష అర ్చనలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార ్యక్రమాలలో కొంకపాక వెంకటేశ్వరశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, సురేందర్‌శర్మ అధిక సంఖ్యలో పాల్గొనా ్నరు.

## ఈనెల 19నుండి 27 వరకు ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాలు

**నేరేడుచర్లటౌన్ మే 18 ప్రభాతవార్త**

నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలో ఈనెల 19నుండి 27వరకు ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్స వాలు నిర్వహిస్తున్నట్లు నేరేడుచర్ల మున్సి పల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, మున్సి పల్ కమీషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లు గురువారం సాయంత్రం తెలిపారు. ఈ వారోత్స వాలలో మురికి కాలువలను శుభ్రపరచడం, పిచ్చిమొక్కలు తొలగించడం, వీధులలోని వ్యర్థాలను శుభ్రం చేయడం, శిధిలావస్థలో ఉన్న భవనాలను గుర్తించి తొలగించుటకు అవసరమైన చర్యలు తీసుకోవడం, నూరుశాతం డోర్‌టు డోర్ చెత్త సేకరణ, మేజర్, మైనర్ నాలాలను శుభ్రం చేయడ ం, పబ్లిక్ బాత్ రూంలను మరమ్మతు చేయడం తదితర కార ్య క్రమాలు చేయనున్నట్లు తెలిపారు.

## ఏం సాధించారని ఆత్మీయ సమ్మేళనాలు : అందోజు శంకరాచారి

**సంస్థాన్‌నారాయణపురం, మే 18 ప్రభాతవార్త**

మునుగోడులో ఏం సాధించారని ఆత్మీయ సమ్మేళనాలు చేస్తున్నారని బిఎస్‌పి నియోజవకర్గ ఇంచార్జీ అందోజు శంకరాచారి మంత్రి జగదీష్‌రెడ్డిని ప్రశ్నించారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు స్థానిక ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్కిఇ తెలియవట, హామీలు తెలియని ఆయన ఎవ్వరికి పని చేస్తున్నాడని, అందుకే ఆయనకు ముందుకుగా అవగాహన సమ్మేళనం పెట్టిందని హితవు పలికారు. చౌటుప్పల్ ప్రాంతంలో విచ్చల విడిగా వ్యర్థ రసాయనాలు పరబోస్తున్నారని, దీనిపై చర్యలు తీసుకోవడం లేదని, డిగ్రీ కళాశాల ఊసే లేదని, స్థానిక పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉపాధి కల్పిస్తామన్న హామీల ఊసే లేదన్నారు. నారాయణపురంలో పోడు భూముల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. సేవాలాల్ భవనాలే లేవన్నారు. చండూరు రెవిన్యూ డివిజన్ కేంద్రంగా చేస్తామన్నారు. ఊసే లేదన్నారు. మునుగోడులో టిఆర్ఎస్ గెలిపిస్తే దత్తత తీసుకుంటామన్న కేటిఆర్ హామీలు ఏమయ్యాయన్నారు. కేవలం కమీషన్‌ల కక్కుర్తితో నాసిరకం సిసి రోడ్లు వేసి



మమా అనిపించుకుంటూ పేద ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తు_న్నారన్నారు. రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజవకర్గ అధ్యక్షులు గండు నాగేంద్ర బాబు, ప్రధాన కార్యదర్శి కత్తుల నర్సి ంహా, నారాయణపురం, నాంపల్లి, చండూరు మండలాల అధ్యక్షులు ఎర్రోళ్ల వెంకటయ్య, పల్లేటి వినోద్, నెరెళ్ల ప్రభుదాస్ తదితరులున్నారు.

## బైకు అదుపుతప్పి ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

**పెద్దవూర, మే 18 ప్రభాతవార్త:**

బైకు అదుపుతప్పి ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర, పల్నాడు జిల్లా, అచ్చంపేట మండలం, పెద్దపాలెం గ్రామానికి చెందిన షేక్ లాల్‌సాహెబ్(50) అను అతను 45రోజుల క్రితం భార్య పిల్లలతో కలిసి పెద్దవూర వచ్చినాడు. పెద్దవూర గ్రామశివారులో తాత్కలిక నివాసం ఏర్పాటు చేసుకుని అక్కడ పట్టాలు కిరాయికి ఇచ్చుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. బుధవారం రోజున సాయంత్రం తన యొక్క యునికాన్ మోటార్ సైకిల్‌పై నిడమనూర్ మండలంలోని పార్వతీపురంకు వెళ్లినాడు. అక్కడ పని చూసుకుని ఒక ఇనుప మంచంను తన యొక్క బండిపై తీసుకుని పెద్దవూరకు వస్తుండగా రాత్రిపూట కొత్తగూడెం గ్రామశివారులోకి వచ్చేసరికి అతని బండి అదుపు తప్పి ప్రమాదవశాత్తు రోడ్డు పక్కన గల కాలువలో పడిపోవడం వల్ల అతను చనిపోవడం జరిగింది. మృతుడికి ముగ్గురు అమా ్మయిలు, ఒక అబ్బాయి సంతానం కలరు. మృతుడి భార్య ద్రాక్షబి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాపు చేస్తున్నట్లు ఎస్ఐ పరమేష్ తెలిపారు.

## ప్రజా సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన

**తుంగతుర్తి 18 ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని తెలంగాణ సాంస్కృతిక సారధి సూర్యాపేట జిల్లా టీం లీడర్ మేడేపల్లి వేణు అన్నారు. గురువారం మండల పరిధిలోని రావులపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంపై కళా బృందంచే ఆటపాట మాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా కంటి వెలుగు, హరితహారం, సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రత, నీటి సంరక్షణ తదితర వాటిపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి ఆదేశాల మేరకు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, ఉదయ్, శ్రీకాంత్, రాములు, ఉపేందర్, లక్ష్మణ్, మంజుల, నాగలక్ష్మి, శిరీష, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలి

**తుంగతుర్తి 18 ప్రభాతవార్త**



రాబోయే ఎన్నికల్లో తుంగతుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగురవేసేందుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని ఎన్ఎస్‌యుఐ మండల కో ఆర్డినేటర్ కొండగడుపుల ప్రవీణ్‌కుమార్ కోరారు. గురువారం అన్నారంలో ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్ సూచనలతో ఎన్ఎస్‌యుఐ గ్రామ నూతన కమిటీ అధ్యక్షుడిగా ఉప్పుల గట్టయ్యను ఎన్నుకోని మాట్లాడారు. పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలన్నారు. మండలంలో పార్టీ బలోపేతం కోసం గ్రామాల్లో నూతన కమిటీలను వేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనూక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్దన్, యువజన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు కొమ్ము జోహర్, ఉప సర్పంచ్ ఉప్పుల యాదయ్య, శేఖర్ పాల్గొన్నారు.

## గ్రామాలాభివృద్దే ప్రభుత్వ లక్ష్యం రైతుబంధు జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి

**యాద్గార్‌పల్లి(మిర్యాలగూడరూరల్), మే 18 ప్రభాతవార్త**



గ్రామాలాభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తుందని రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లి గ్రామంలో రూ. 45లక్షలతో నిర్మిస్తున్న పక్క కాల్వల నిర్మాణ పనులను అయన ప్రారంభించి మాట్లాడుతూ పట్టణాలకు దీటుగా గ్రామీణ ప్రాంతాల్లో సిసి రోడ్లు, డ్రైనేజీ కాల్వల నిర్మాణం పట్టణ ప్రాంతాలతో సమానంగా అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అర్‌అండ్‌బి డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గణేష్, జెఈ రాంబాబు, పిఎసిఎస్ చైర్మన్ పాదూరి సంజీవరెడ్డి, సర్పంచ్ దుండిగాల యాదమ్మశ్రీనివాస్, ఉపసర్పంచ్ సుధాకర్, వేణుగోపాల్‌రావు, ఎల్లయ్య, ఎర్రయ్యయాదవ్,పద్మ, వీరేశం, వెంకట్‌రెడ్డి, అంజయ్య, నాగేందర్, అంజనేయులు, గ్రామకార్యదర్శి రవి, శ్రీను, మట్టయ్య, వెంకటేశ్వర్లు, కొండల్, గుర్వయ్య, వెంకన్న, రాము తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌కేవీ హమాలీ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

<u>మోత్కూరు ప్రభాతవార్త:</u>

మండల కేంద్రంలో గల వ్యవసాయ మార్కెట్‌లో భారత రాష్ట్ర సమితి కార్మిక విభాగం నియోజకవర్గ బాధ్యులు గౌడిచర్ల సత్యనారాయణ గౌడ్ నిర్వహించిన బిఆర్ఎస్‌కేవీ హమాలి యూనియన్ నూతన కమిటీ ఎన్నిక కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా మార్కెట్ కమిటీ చైర్మన్ కొణతం యాకుబ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పొన్నబోయిన రమేష్ విచ్చేసారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ యాకుబ్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తరువాత ముఖ్యమంత్రి కేసీఆర్ కార్మిక సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ భీమా పథకాలను నియోజకవర్గలో అర్హులైన ప్రతి ఒక్క కార్మికునికి అందేలా చేస్తు ఆయా సందర్భంలనుసారంగా వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు ఎల్లవేళలా సహాయ సహకారాలను అందిస్తున్న నాయకుడు ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ అని అన్నారు. గతం కంటే నేడు హమాలీ రంగంలో భిన్నమైన మార్పులు వచ్చాయని అన్నారు. ప్రతి ఒక్కరూ ఐక్యగా ఉండి హక్కులను సాధించుకోవాలని అన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ నాయకులకు శుభాకాంక్షలు తెలియజేసి అబినందించారు. అదేవిధంగా అతిత్వరలో బీఆర్ఎస్‌కేవీ జెండా ఆవిష్కరణ, సభ్యత్వ కార్డులను పంపిణీ



చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా సూరిబాబు, ఉపాధ్యక్షుడిగా భిక్షం, ప్రధాన కార్యదర్శిగా కూరెళ్ల సోమయ్య, కార్యదర్శిగా కూరెళ్ల రాములుతో పాటు మిగతా కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.

# వాసాలమరి గ్రామంలో అభివృద్ధి పనులను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

<u>తుర్కపల్లి ప్రభాతవార్త:</u>

తుర్కపల్లి మండలం ముఖ్యమంత్రి దత్తత గ్రామం వాసాలమర్రిలో గురువారం అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్మిస్తున్న ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల భవనాల నిర్మాణ పనులు, ఆరోగ్య ఉప కేంద్రము, అంగన్వాడీ కేంద్రాల పనులను పరిశీలించారు. రామ్ శెట్టి పల్లిలోని అంగన్వాడీ కేంద్ర నిర్మాణ పనులను పర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నిర్మాణ పనులను పారదర్శకంగా చేపట్టాలని, నాణ్యమైన మెటీరియల్ వినియోగించాలని, గడువు లోపల పనులు పూర్తి చేయాలని డీఈలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుశీల రవీంద్రనాయక్, మండల ప్రత్యేక అధికారి శ్యాంసుందర్, డిపిఓ సునంద, డిఈలు శివకుమార్,



గిరిధర్, సర్పంచ్ పోగుల ఆంజనేయులు, ఎంపీఓ వెంకటేశ్వర్లు, పిఆర్ఏఈ తులసి కృష్ణ, సెక్రెటరీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తరుగు పేరిట రైతులకు శఠగోపంపెడుతున్న మిల్లర్లు

<u>గుండాల ప్రభాతవార్త:</u>

తరుగు పేరిట రైతులకు శఠగోపం పెడుతున్న మిల్లర్లపై ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు డిమాండ్ చేశారు. గురువారం ఆయన మండలంలోని అనంతారం గ్రామంలో జరిగిన సిపిఐ మండల కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ.. రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, మిల్లర్లు సిండికేట్‌గా మారి రైతులు ధాన్యానికి తరుగు పేరుతో తూకం వేసిన ధాన్యాన్ని కటింగ్ చేయడం రైతులను మోసం చేసినట్లే అవుతుందని, తక్షణమే ఈ మోసాన్ని ప్రభుత్వం అరికట్టాలని డిమాండ్ చేశారు. అసంపూర్తిగా వదిలివేసిన కాలువలను పూర్తి చేయాలని, ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ పథకాన్ని తక్షణమే అమలు చేయాలని, ఇటీవల దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారాన్ని రైతులకు తక్షణమే అందజేయాలన్నారు. జూన్ 4న కొత్తగూడెంలో జరిగే బహిరంగ సభకకు లక్ష జన సమీకరణముతో సభ జయప్రదం చేయాలని కార్యకర్తలను




కోరారు. సీపీఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే.హరిచంద్ర, జనగామ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న, మండల కార్యవర్గ సభ్యులు జి.వెంకన్న, బి.బక్కయ్య, స్వామి, చంద్రయ్య, కే.స్వామి, టి.చంద్రయ్య పాల్గొన్నారు.

# 11వ వేతన ఓప్పందంపై సంతకాలు చేసిన బీఆర్ఎస్‌కేవీ శ్రేణులు

<u>యాదగిరిగుట్ట ప్రభాతవార్త:</u>

ప్రీమియర్ ఎక్స్‌ప్లోసివిస్ లిమిటెడ్ కంపెనీ కార్మికులు 11వ వేతన ఒప్పందంపై జెసీఎల్ సమక్షంలో టిఆర్ఎస్‌కేవీ యూనియన్ అధ్యక్షులు గొంగిడి మహేందర్ రెడ్డి, ప్రకాష్ సంతకాలు చేశారు. హైదరాబాదులో జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ సమక్షంలో పెద్ద కందుకూర్ ప్రీమియర్ ఎక్స్‌ప్లోసివ్ కంపెనీ లిమిటెడ్



కార్మికుల యొక్క 11వ వేతన ఒప్పందంపై సంతాకలు చేసిన సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. వేతన ఒప్పందం టిఆర్ఎస్‌కేవీ యూనియన్ ఆధ్వర్యరంలో కార్మికులకు గతంలో లేని విధంగా ఒక గొప్ప వేతన ఒప్పందం చేసుకున్నామని, ఈ సందర్భంగా కార్మికులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ కేవీ యూనియన్ కమిటీ సభ్యులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# రాజాపేట ఎస్ఐకి సన్మానం

<u>రాజాపేట ప్రభాతవార:</u>



రాజాపేట ఎస్సై సుధాకర్‌రెడ్డిని గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో పలువురు సన్మానించారు. బిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సామల రమేష్, మిల్క్ సొసైటీ మాజీ చైర్మన్ గంగు రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి

<u>*కోదాడరూరల్ మే 18 ప్రభాతవార్త*</u>

బైక్ అదుపుతప్పి ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలపరిధిలోని తొగర్రాయి గ్రామం వద్ద గురువారం చోటు చేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం మండలపరిధిలోని కూచిపూడి గ్రామానికి చెందిన మిర్యాలగోవిందస్వామి తన విధి నిర్వహణ నిమిత్తం మేళ్ళచెరువుకు వెళుతుండగా తొగర్రాయి గ్రామశివారులో సబ్‌స్టేషన్‌వద్ద అకస్మాత్తుగా కుక్క అడ్డు రావడంతో బైక్ అదుపుతప్పి కిందపడిపోయాడు. బాధితుడిని చికిత్స నిమిత్తం ఖమ మ్ ంకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందినట్లు తెలిపారు.

# కొమిరెల్లి కలమ్మ దశదిన కర్మలో పాల్గొన్న ప్రముఖులు

<u>వలిగొండ, ప్రభాతవార్త :</u>



మండలంలోని దాసిరెడ్డిగూడెం సర్పంచ్ కొమిరెడ్డి సరిత సంజీవరెడ్డి అత్త కలమ్మ ఇటీవల మృతిచెందగా గురువారం జరిగిన దశదిన కర్మల్లో జడ్పీచైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిలు విరివిగా పాల్గొని ఆమె చిత్రపటనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సూరకంటి వెంకట్‌రడెడ్డి, ఎంపీటీసీ లు, సర్పంచ్‌లు, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్‌రెడ్డి ఎంఈపపీ నూతి రమేష్‌రాజు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్థికసహాయం

<u>ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :</u>



కూరేళ్ళ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన గడ్డం లక్ష్మీనర్సు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడంతో వారి కుటుంబాన్ని గ్రామ సర్పంచ్ బాషబోయిన ఉప్పలయ్య యాదవ్ గ్రామశాఖ ఆధ్వర్యంలో పరామర్శించారు. అనంతరం రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు ఎరుకల స్వామి, సెక్రటరి జనరల్ గడ్డం అశోక్, ఉపసర్పంచ్ కొమ్మి నరేష్, జిల్లా నాయకులు ఉప్పల నర్సింహా, గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి గడ్డం నర్సింహా, మండల విద్యార్ధి విభాగం కార్యదర్శి కూరెళ్ళ మణికుమార్, విద్యార్థి విభాగం గ్రామశాఖ అధ్యక్షులు తుమ్మలగూడెం సాయి, ఎస్సీ సెల్ గామశాఖ అధ్యక్షులు సానికొమ్ము సురేష్, నార్కట్‌పల్లి రవి, పొన్న మత్స్యగిరి, నార్కట్‌పల్లి నవీన్, కొంపల్లి భిక్షం, నార్కట్‌పల్లి నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రీశుని సేవలో ఎమ్మెల్సీ రవీందర్‌రావు

<u>యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :</u>

యాదాద్రిభువనగిరి జిల్లా యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారిని గురువారం ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్‌రావు కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ఈయనకు దేవస్థాన అధికారులు దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా ఎమ్మెల్సీ దంపతులు అంతరాలయం చుట్టూ ప్రదక్షణ



గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. దేవస్థాన సిబ్బంది ఘనంగా సత్కరించి శ్రీస్వామి వారి ప్రసాదాన్ని వితరణ గావించారు.

# నేషనల్ మెయిన్ మెరిట్ స్కాలర్షిప్‌కు ఎంపికైన విద్యార్థులు

**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి పూర్తి చేసుకున్న ముగ్గురు విద్యార్థులు బోళ్ల సంజయ్‌కుమార్‌రెడ్డి, మాడోత్ రామ్‌చరణ్, పేరాల అక్షయ గురువారం ప్రకటించిన నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్(ఎన్ఎంఎంఎస్) 2022-23 విద్యా సంవత్సరానికి ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బూరుగు మహేందర్‌రెడ్డి తెలిపారు. ఈ విద్యార్థులకు సంవత్సరానికి 12000 చొప్పున 9,10వ తరగతిలో కేంద్ర ప్రభుత్వం మెరిట్ స్కాలర్షిప్‌ను అందివ్వనుందని, ఒకవేళ ఈ విద్యార్దులు హాస్టల్ వసతి లేకుండా ప్రభుత్వ కళాశాలలో చదివినటనఓలయితే ఇంటర్ మొదటి సంవత్సరం, ద్వితీయ సంవత్సరాలకు కూడా సాల్కర్షిప్ అందివ్వడం జరుగుతుందని, అలాగే ప్రతి సంవత్సరం పాఠశాల నుండి ఇద్దరు లేదా ఆ పైన ఎంపికవడం జరుగుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బూరుగు మహేందర్‌రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు. పారుపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన సుంకరి సోని ఎన్ఎంఎంఎస్ సాల్కర్షిప్‌కు ఎంపిక అయినట్లు ప్రధానోపాధ్యాయులు రాంప్రసాద్ తెలిపారు. వీరిని రాజాపేట ఎంఈఓ జంగిటి కృష్ణ ప్రత్యేకంగా అభినందించారు.

# కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి

## జడ్‌పిటిసి పుల్లెంల సైదులు

*మాడ్గులపల్లి, మే 18 ప్రభాతవార్త*

అందత్వ రహిత తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కంటివెలుగు రెండవ విడత శిబిరాన్ని కొత్తగూడెం గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జడ్‌పిటిసి పుల్లెంల సైదులు, వైస్ ఎంపిపి సూదిరెడ్డి సుమలతశ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం మాడ్గులపల్లి మండలం కొత్తగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాన్ని స్థానిక గ్రామ పంచాయితీ సర్పంచ్ సింగం శివతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామంలో 3రోజులపాటు నిర్వహించే కంటివెలుగు శిబిరంలో 18పైబడిన ప్రతి ఒక్కరికీ ఉచితంగా కంటి వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కావాల్సిన కళ్లజోడు మందులను ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. గ్రామ ప్రజలందరూ కంటి పరీక్షలు చేయించుకొని ఇబ్బందులు లేకుండా వైద్య బృందానికి సహకరించాలని సూచించారు. కంటివెలుగు డాక్టర్ ఫిర్దోజ్ మాట్లాడుతూ మొదటి రోజు 150మందికి కంటి పరీక్షలుచేసి అవసరమైన



కళ్లద్దాలు, 24మందికి రీడింగ్ గ్లాస్ అందజేసి దూరం దగ్గర సైట్ ఉన్న 22 మందికి అవసరమైన కళ్లజోళ్ల కోసం ఆర్డర్ పెట్టడం జరిగిందన్నారు. కంటి శుక్లాలతో బాధపడే 34మందిని గుర్తించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో సిహెచ్ఓ సోమయ్య, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు గడ్డం ప్రభాకర్‌రెడ్డి, ఆప్తోమెట్రిస్ట్ నర్గీస్, ఎఎన్ఎంలు భవాని, సవిత, సునిత, డిఈఓ షేక్ నస్రీన్, ఆశావర్కర్లు యాదమ్మ, సునీత, చంద్రకళ, గిరిజ, గ్రామ పంచాయితీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా దివ్యాంగులకు ఉచిత బస్ పాస్ లయన్ మధుసూదన్ రెడ్డి

*మంచిర్యాల, ప్రభాతవార్త*



మంచిర్యాల జిల్లా స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధి లయన్ వి.మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ సహాయ సహకారాలతో మంచిర్యాల జిల్లాలోని దివ్యాంగులకు ఉచిత బస్సు పాస్ సౌకర్యాన్ని కల్పించే కార్యక్రమాన్ని ఈ నెల 20,21 వ తేది శని, ఆదివారాలలో మంచిర్యాల ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో ఉదయం 10 నుండి నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ ప్రాంతానికైనా ఆర్డీనరీ, ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సులలో సంవత్సరం పాటు సగం ధరకే ప్రయాణించవచ్చని ఈ సదవకాశాన్ని సద్వినియోగపరుచుకోవలసినదిగా జిల్లాలోని దివ్యాంగులకు విజ్ఞప్తి చేశారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలు కండి

*నస్పూర్, ప్రభాతవార్త*



రక్తదానం చేసి ప్రతి ఒక్కరు ప్రాణదాతలు కావలని మంచిర్యాల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ తెలిపారు. గురువారం తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ నస్పూర్ తహసిల్దార్ కార్యాల సిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ఇతరుల ప్రాణాలు కాపాడాలని కోరారు. ఈ శిబిరంలో 60 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ దాసరి వేణు, తహసిల్దార్ జ్యోతి, నస్పూర్ మున్సిపల్ చైర్మన్ అసంపల్లి ప్రభాకర్, కమిషనర్ తన్నీరు రమేష్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## దండేపల్లిలో రక్తదాన శిబిరానికి విశేష స్పందన




*దండేపల్లి, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లబించింది గురువారం రెవెన్యూ డిపార్ట్‌మెంట్, పంచాయతీ రాజ్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో మంచిర్యాల రెడ్ క్రాస్ సొసైటి వారి సహకారంతో నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. మండలంలోని పలు గ్రామాలకు చెందిన 55 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ హనుమంతరావు మాట్లాడుతూ రక్తహీనతతో బాధపడుతున్న వారికి ప్రమాదంలో గాయపడ్డ వారికి రక్తం అత్యవసరంగా ఉంటుంది కాబట్టి వారి కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రంజిత్ ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, తహసిల్దార్

## చిన్న బూద గ్రామంలో ఎద్దుల బండ్ల పరుగు పందెం పోటీ

*బెల్లంపల్లి, ప్రభాతవార్త*

బెల్లంపల్లి నియోజకవర్గంలోని బెల్లంపల్లి మండలం చిన్న బూద గ్రామంలో ఎద్దుల బండ్ల పరుగు పందెలను ముత్తే అనిల్ రైతుల టీం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు నాతరీ స్వామి గ్రామ పెద్దలు తొంగల మల్లేష్, డోల్కసి సత్తయ్య, సుంకరి విగ్నేష్, బియ్యాల సత్తయ్యలు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది. ఇందులో మంచిర్యాల జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన 8 మంది రైతులు వారి ఎద్దుల బండ్లతో ఈ పోటీలలో పాల్గొనడం జరిగింది. ఇందులో మొదటి విజేతగా మంచిర్యాల జిల్లా మంచిర్యాలలోని ముత్యారి శ్రీనివాస్, రెండవ విజేతగా మందమర్రి మండలం పొన్నారం గ్రామ యువ రైతు పెంచాల లక్ష్మణ్, మూడవ విజేతగా తాండూర్ మండలం అచలాపూర్ గ్రామ యువరైతు పుష్పాల నారాయణ విజేతగా నిలవడం జరిగింది. వీరికి బెల్లంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నాతరి స్వామి, గ్రామ పెద్దలు శాలువాతో సత్కరించి వారికి ప్రైజ్‌మనీ ఇవ్వడం జరిగింది. మొదటి బహుమతి 5500, రెండవ బహుమతి 3500, మూడవ బహుమతి 2500, ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కాంగ్రెస్ నాయకులు జంగపల్లి రాజారామ్, తొంగల శేఖర్, బామాండ్లపెల్లి బానేష్, నాతరీ హరిప్రసాద్, ఎంబడి మహేందర్, బండి లక్ష్మణ్, కనుకుంట్ల రాజేష్, వెంకట్ యాదవ్, ఖాలిల్, సమ్మిరెడ్డి, మనోహర్, శేఖర్, జూపల్లి రాజ్‌కుమార్, రైతులు పెద్దఎత్తున తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల పట్టణంలో రఘున్న అంబలి ప్రారంభం

*మంచిర్యాల, ప్రభాతవార్త*



రఘునాథ్ వెరబెల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం మంచిర్యాల పట్టణంలోని అర్చన్ టెక్స్ చౌరస్తా క్వాలిటీ బేకరీ ముందు రఘున్న అంబలి కేంద్రాన్ని బిజేపి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్ ప్రారంభించారు. మండే ఎండల్లో వివిధ ప్రాంతాల నుండి పట్టణానికి వివిధ పనుల నిమిత్తం మార్కెట్‌కు వచ్చే ప్రజలకు ఎండ నుండి ఉపశమనం కల్పించడానికి సేవ కార్యక్రమంలో భాగంగా అంబలి పంపిణీ కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని రఘునాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వంగపల్లి వెంకటేశ్వర్ రావు, రజనీష్ జైన్, మోటపలుకుల తిరుపతి, రంగశ్రీశైలం, ఆకుల సంతోష్, రాకేష్ రెన్వా, సాతిని రాజు, రెడ్డిమల్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ మందమర్రి పట్టణ కమిటీ ఎన్నిక

### -పట్టణ అధ్యక్షునిగా జక్కుల సమ్మయ్య

*మందమర్రి, ప్రభాతవార్త*




గురువారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలంగాన తెలుగుదేశం పెద్దపల్లి పార్లమెంట్ అధ్యక్షులు బి.సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో మందమర్రి పట్టణ కమిటీ ప్రకటన చేశారు పట్టణ అధ్యక్షులుగా జక్కుల సమ్మయ్యను రెండోసారి నియమించడం జరిగింది. మున్సిపల్ ఇంచార్జి ముల్కల లక్ష్మిరాజ్యం, ఉపాధ్యక్షుడు వడ్నాల సత్యనారాయణ, కరిడే తిరుపతి, బోర్లకుంట శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కారం రాజు, ఎదులపురం సురేష్, అధికార ప్రతినిధిగా గోలేటి సురేందర్, ప్రచార కార్యదర్శిగా సెగ్గెమ్ రవికుమార్, ప్రధాన సహాయక కార్యదర్శిగా పిల్లి శంకర్, ఆర్గనైజేషన్ సెక్రటరీగా జమాల్పూర్ సత్యనారాయణ, సహాయ కార్యదర్శిగా శశిని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వాసాల సంపత్, మహిళా మున్సిపల్ ఇంచార్జ్ జయ, సీనియర్ నాయకులు చాట్లపల్లి రాజేష్, ఉపాధ్యక్షురాలు సువర్ణ, సంధ్య, కవిత, రాజమణి, మమత, పద్మ, రజిత, రసూల్, హసీనా, పాసికంటి హరి, తిరుపతి, శశి, చోటు తదితరులు పాల్గొన్నారు.

# వరిలో తడి,పొడి సాగు విధానం మేలు

**- జిల్లా వ్యవసాయాధికారి**
**శ్రీనివాస్‌రావు**

కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :

మారుతున్న వాతావరణ పరిస్థితుల కారణంగా వరిసాగులో నీటి సామర్థ్య యాజమాన్య పద్ధతులు పాటించడం ఎంతో అవసరమని, మిథేన్ కాలుష్య నివారణకు తడి, పొడి సాగు విధానం ఎంతో మేలు కలుగుతుందని జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాస్‌రావు అన్నారు. గురువారం కాగజ్‌నగర్ మండలంలోని కోసిని, వంజిరి రైతువేదికల్లో కోర్ కార్బన్ ఎక్స్ సొల్యూషన్స్ (సీసీఎక్స్) హైదరాబాద్ వారి సహకారంతో రూరల్ అవర్‌నెస్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ సొసైటి కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ ఆధ్వర్యంలో వరి పంటలో తడి,పొడి సాగు విధానంపై జిల్లా వ్యవసాయాధికారి ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న వాతావరణ పరిస్థితుల వల్ల భూగర్భ జలాలపై ఒత్తిడి పెరగడం వల్ల వ్యవసాయంలో నీటి సామర్థ్య యాజమాన్య పరిస్థితులను పాటించడం ఎంతో అవసరమని రైతులు తడి,పొడి పద్ధతిలో వరి సాగు చేయడం వలన వరి పంట వేరు వ్యవస్థ బలంగా అభివృద్ధి చెందిన బలమైన గాలులకు కింద పడిపోకుండా ఉంటుందని , దిగుబడి కూడా అధికంగా వస్తుందని అన్నారు. అనంతరం రైతులను ఉద్దేశించి సీసీఎక్స్ కన్సలెంట్ డాక్టర్ నర్సింహారెడ్డి మాట్లాడుతూ రైతులందరూ తడి,పొడి పద్ధతిలో వరిసాగు చేస్తే లాభాదాయకంగా ఉంటుందని అన్నారు.




తడి,పొడి విధానం అమలు పద్ధతి, పాటించవల్సిన జాగ్రత్తలు, ప్రయోజనాలపై రైతులకు వివరించారు. సీసీఎక్స్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో అభినందనీమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఏలు మిలింద్‌కుమార్, రాజుల నాయుడు, ఏఓలు జి. రామకృష్ణ, ఖాదర్ హుస్సేన్, ఆయా మండలాల ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.

# తప్పుడు మరణ ధృవీకరణ పత్రంపై విచారణ

కౌటాల , ప్రభాతవార్త :



మండలంలోని గుడ్లబోరి గ్రామ పంచాయతీ వైగం గ్రామానికి చెందిన చౌదరి నానాజీ మరణ ధృవీకరణ పత్రంపై గత నాలుగు సంవత్సరాలుగా విచారణ జరుగుతున్నాయి. గురువారం కాగజ్‌నగర్ రెవెన్యూ డివిజన్ అధికారి రాజేశ్వర్ మరణ ధృవీకరణ పత్రంపై సమగ్ర విచారణ జరిపారు. అప్పటి కార్యదర్శి జలంధర్ తప్పుడు మరణ ధృవీకరణ పత్రం ఇచ్చారని వ్యవసాయశాఖ అధికారులు, నానానాజీ కుటుంబ సభ్యులు రైతుభీమా కోసం దరఖాస్తు చేసుకోగా దానిని నిలిపివేశారు. దీంతో నానాజీ కుటుంబ సభ్యులు వ్యవసాయ అధికారులపై సిర్పూర్ (టి) హైకోర్టులలో కేసులు వేశారు. ఈ ధృవీకరణ పత్రంపై డీఎల్‌పిఒ , రెవెన్యూ అధికారులు పలుమార్లు విచారణలు జరిపి నివేదికలు ఉన్నాతాధికారులకు అందించారు. తాజాగా ఆర్డీవో రాజేశ్వర్ ధృవీకరణ పత్రంపై పలు కోణాల్లో విచారణ జరిపారు. ఇందులో వైగాం గ్రామానికి చెందిన చౌదరి నానాజీ 16 జూలై 2018 రోజున మరణించినట్లు ఆయన విచారణలో తేలింది. కాగా మరణ ధృవీకరణ పత్రం మాత్రం 17 ఆగస్టు 2018లో మరణించినట్లు కార్యదర్శి జలంధర్ ధృవీకరణ పత్రం అందించారు. ఇందులో 17వ ఆగస్టు 2018న నానాజీ మరణించినట్లు 18వ తేదీ నానాజీ కుటుంభీకులు మరణ ధృవీకరణ పత్రం కోసం దరఖాస్తు చేసినట్లు, 19 ఆగస్టు 2018 రోజున పంచాయతీ కార్యదర్శి జలంధర్ పంచాయతీ రిజిస్ట్రార్‌లో మరణ ధృవీకరణ రిజిస్ట్రేషన్ నమోదు చేశారు. అయితే 19 ఆగస్టు 2018 ఆదివారం వచ్చింది. మరణ ధృవీకరణ పత్రం 19అక్టోబర్ 2018 రోజున బధిత కుటుంభీకులకు అందించినట్లు రికార్డులో ఉంది. 2018 అక్టోబర్ 19 రోజు దసరా పండుగ వచ్చింది. దసరా పండుగ రోజు జగిత్యాల పట్టణంలో నివాసముండే కార్యదర్శి జలంధర్ మరణ ధృవీకరణ పత్రం ఎలా వచ్చి ఇస్తారని ఆర్డీవో రాజేశ్వర్ కార్యదర్శిని ప్రశ్నించారు. మరణ ధృవీకరణ పత్రంలో సాక్షులుగా ఉంచిన బడికే బహుజికి చదువు రాదు కానీ రిజిస్ట్రర్‌లో అతను సంతకం చేసినట్లు ఉంది. బహుజిని ఆర్డీవో తిరిగి సంతకం చేయమని అడగగా తాను చదువుకోలేదని ఎక్కడైనా వేలిముద్ర వేస్తానని ఆయన తెలిపారు. ఇందులో సాక్షులుగా ఉన్నటువంటి బడికే భరత్ ఎల్ములె పత్తు సాహరే బాబన్‌లను సంతకాల విషయమైన ఆర్డీవో విచారించగా మృతుడు నానాజీ కొడుకు మా నాన్న చనిపోయాడు డెత్ సర్టిఫికెట్ కోసం సాక్షుల సంతకం కావాలని అంటే మేమే పెట్టాము కానీ ఎప్పుడూ చనిపోయింది మాకు చెప్పలేదని చదువు మాకు రాదని సాక్షులు ఆర్డీవో ముందు తెలిపారు. మరణ ధృవీకరణ రిజిస్ట్రేషన్ ఆదివారం చేయడం, ధృవీకరణ పత్రం దసరా పండుగ రోజు ఇవ్వడం, అంగన్‌వాడీ రిజిస్టర్‌లో 16 జూలై 2018 రోజున మరణించినట్లు ఉండడం వీటన్నిటిని బట్టి చూస్తే కార్యదర్శి జలంధర్ తప్పుడు మరణ ధృవీకరణ పత్రం మంజూరు చేసినట్లు స్పష్టంగా తెలుస్తోంది. ఆర్డీవో సాక్షులను, గ్రామ పెద్దలను పూర్తి సమాచారం అడిగి సేకరించారు. పూర్తి సమాచారాన్ని జిల్లా కలెక్టర్‌కు అందించనున్నట్లు ఆర్డీవో రాజేశ్వర్ తెలిపారు.

# ఈస్గాం శివమల్లన్న స్వామి ఆలయంలో రుద్రాభిషేకం

కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ మండలంలోని ఈస్గాం శివమల్లన్న స్వామి దేవాలయంలో సిర్పూర్ పేపర్ మిల్స్ ప్రతినిధులు కుటుంబ సభ్యులు మరియు మైలారం మురళి దంపతులు రుద్రాభిషేకం చేశారు. మాస శివరాత్రి సందర్భంగా ఉదయం వేద పండితులు నరహరి శర్మ, ఆలయ అర్చకులు సంతోష్ శర్మ ఆధ్వర్యంలో వారిచే రుద్రాభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని భక్తుల సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ రాజేశ్వర్‌రావు, భక్తులు పాల్గొన్నారు.



## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కాగజ్‌నగర్ టౌన్, ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ పట్టణంలోని బస్టాండ్, రిక్షా కాలనీ ఏరియాలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ టౌన్ ఏఇ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బస్టాండ్ ప్రాంతంలో విద్యుత్ తీగలుక అడ్డుగా ఉన్న చెట్లను తొలగించే ప్రక్రియలో భాగంగా ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అతరాయం ఉంటుందని విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

## కారుణ్య నియామక పత్రాలు అందజేత

మందమర్రి, ప్రభాతవార్త



గురువారం మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మెడికల్ ఇన్‌వాలిడేషన్ డిపెండెంట్లు 10 మందికి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.మోహన్ రెడ్డి చేతుల మీదుగా కారుణ్య నియామక పత్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.మోహన్ రెడ్డి మాట్లాడుతూ మందమర్రి ఏరియాలో ఇప్పటివరకు కారుణ్య నియామకాల ద్వారా 1555 మందికి ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఇతర పరిశ్రమలతో పోలిస్తే సింగరేణిలో పని స్థలాలు సమయాలు భిన్నంగా ఉంటాయని విధులకు గైర్హాజరు అయితే ఉద్యోగ భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని కావున కష్టించి పనిచేసి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జియం ఏ.రాజేశ్వర్ రెడ్డి, టిబిజికెఎస్ వైస్ ప్రెసిడెంట్ మేడిపల్లి సంపత్, ఏఐటియూసి బ్రాంచ్ సెక్రటరీ ఎస్. సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, డివైపిఎం సత్యబోస్, యూనియన్ లీడర్లు పాల్గొన్నారు.

## అక్రమంగా క్వార్టర్‌లో ఉంటున్న వారిపై చర్యలు తప్పవు

మందమర్రి, ప్రభాతవార్త

మందమర్రి ఏరియాలో గల కంపెనీ క్వాటర్లలో కొంతమంది వ్యక్తులు తాళాలను పగలగొట్టి చొరబడుతున్నారని వారందరి పైన చట్టపరమైన చర్యలు తీసుకోబడుతుందని సింగరేణి యాజమాన్యం ఒక ప్రకటనతో తెలియజేసింది. స్థానిక మూడో జూన్‌లో సింగరేణి కార్మికునికి కేటాయించిన క్వార్టర్లు ఒక ప్రైవేటు వ్యక్తి తాళం పగలగొట్టి చొరబడ్డారని అతనిని ఖాళి చేయించడానికి అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని ఇప్పటివరకు సింగరేణి క్వాటర్‌లో అక్రమంగా నివసిస్తున్న వారు కానీ ఇకపైన అక్రమంగా తాళాలు పగలగొట్టి చొరబడాలనుకునే వారు కూడా సింగరేణి సంస్థ తీసుకునే చట్టపరమైన చర్యలకు బాధ్యులవుతారని సింగరేణి సంస్థ గురువారం ఒక ప్రకటనలో తెలియజేసింది.

## క్రీడాకారులు రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించాలి

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



క్రీడాకారులు విద్యతో పాటు రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించాలని ఎంపీపీ పోటే శోభాబాయి సాయినాథ్ అన్నారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో సీఎం కప్ పోరులో పాల్గొని విజయం సాధించిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో ఇంద్రవెల్లి సర్పంచ్ కొరెంగ గాంధారి సుంకట్ రవ్, ఎంపీడీఓ పుష్పలత, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటీసీలు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ కాలే, పంట నష్టపరిహారం రాలే

ముస్తాబాద్, ప్రభాతవార్త.

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏళ్ళబాల్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించి, కెసిఆర్, కెటిఆర్ చిత్ర పటాన్ని దహనం చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ రైతులకు ఏక కాల లక్ష రూపాయల రుణమాఫీ కాలేదని, ప్రకటించిన ఎకరాకు పది వేల పంట నష్టపరిహారం ఇప్పటి వరకు రైతులకు జమా కాలేదని, దాన్ని కూడా రాజకీయానికి వాడుకోవాలని రైతుల అకౌంట్‌లో జమా చేయకుండా చెక్కులు ఇస్తే నాయకులు రైతులకు అందించి రాజకీయ లబ్ధి పొందాలనే ఆలోచన చేస్తున్నారని ఆరోపించారు. రైతుల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే ఏకకాల లక్ష రూపాయల రుణ మాఫీతోపాటు ఎకరాకు



పది వేల రూపాయల నష్టపరిహారం ఎలాంటి షరతులు లేకుండా నేరుగా రైతు అకౌంట్లో జమా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర రైతుల ప్రయోజనాలు పట్టవు కానీ పంజాబ్ రైతులకు మాత్రం ప్రభుత్వ సొమ్మును పంచి పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండం రాజిరెడ్డి, శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బుర్ర రాములు, ఎంపిటిసి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ తిరుపతి, పట్టణ అధ్యక్షుడు గజ్జెల రాజు తదితరులున్నారు.

## జనసేన సమితి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకుల పంపిణీ

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలోని శాలవాడలో నివసిస్తున్న ఎండి. వసీమా భర్త మృతి చెందాడు. ఆమెకు ఒక కూతురు కలదు. ఆమె బాలికల ఉన్నత పాఠశాలలో అటెండర్ గా పనిచేసేది. రెగ్యులర్ అటెండర్లు రావడం వల్ల ఆమెను జాబ్ తొలగించారు. ఆమెకు ఇప్పుడు కుటుంబ పోషణ భారంగా మారడంతో మా జనసేన సమితిని ఆశ్రయించి పరిస్థితిని వివరించారు. దానికి మా వంతు కృషితో బియ్యం, నిత్యావసర సరుకులు, కూరగాయాలు, ఇంటికి సంబంధించిన కొన్ని వస్తువులు అందజేశారు. అనంతరం ఎండి వసీమా, ఎండి. నీలు మాట్లాడుతూ..... మాకు ఈ సహాయం చేసినందుకు జనసేన సమితికి ధన్యవాదములు తెలుపుతూ ఇప్పుడు ఆరోగ్యం బాలేక జాబ్ చేయలేని పరిస్థితులలో మేము ఉన్నామని ఎవరైనా ఇస్తేనే తినే పరిస్థితిలో మేమున్నామని అన్నారు. ఇంకా ఎవరైనా దాతలు ముందుకు వచ్చి మాకు సహాయం చేయాలని వారు కోరారు. అనంతరం జన సేవా సమితి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్రాన్ మాట్లాడుతూ..... ఇంకా ఎవరైనా జమ్మికుంటలోని ధనవంతులు రాజకీయ నాయకులు ఎవరైనా వీరికి సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేవ సమితి వెల్ఫేర్ అధ్యక్షులు ఎండి. ఇమ్రాన్, ఉపాధ్యక్షులు పల్నాటి అభిలాష్, సబ్బని విశ్వ, శేఖర్, ఎండి. వసీమా, ఎండి. నీలు తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన బొద్దుల

ఎలిగేడు,ప్రభాతవార్త :



జూలపల్లి మండల కేంద్రంలో ఇరువురాల ఇస్తారి అబ్బాపూర్ గ్రామానికి చెందిన శ్రీరాముల లక్ష్మం పతిలు అనారోగ్యంతో మృతి చెందడంతో నిరుపేద కుటుంబాలు ఆర్థిక సహాయం అందించాలని తమ అనుచరులు కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొద్దుల లక్ష్మణ్‌ను కోరగా వెంటనే స్పందించి పిడుగురాళ్ల ఇస్తారి అంతేక్రియలకు శ్రీరాముల లక్ష్మీపతి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కేసీఆర్ సేవాదళం జిల్లా అధ్యక్షులు దందే వెంకటేశ్వర్లు,జిల్లా ప్రధాన కార్యదర్శి చాతలకాంతయ్య, హనుమయ్య, తేజ రాజు,సాయిలు,శంకరయ్య,భూమయ్య, ఎల్లమ్మ,అమరగాని శ్రీనివాస్,గన్న మహేందర్‌రెడ్డి,శ్రీరాములు,మల్లేశం,శంకరయ్య, అంజయ్యలు పాల్గొన్నారు.

## అందుబాటులో జీలుగు విత్తనాలు

ఎలిగేడు,ప్రభాతవార్త :

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎలిగేడు,ధూళికట్ట సహకార సంఘం సెంటర్లలో సబ్సిడీ జీలుగు విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి ఉమాపతి తెలిపారు. ఒక్కో 30 కిలోలు ఉంటుందని సబ్సిడీ ధర 843 రూపాయలు చెల్లించాలని కావాల్సిన రైతులు తమ వ్యవసాయ పట్టాదార్ పాస్ బుక్కు జిరాక్స్,ఆధార్ కార్డులతో సహకార కేంద్రాల్లో సంప్రదించాలని కోరారు.

## బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అనుబంధ సంఘాల కమిటీల ఎన్నిక

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మండలంలోని జగ్గయ్యపల్లి బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అనుబంధ కమిటీల ఎన్నిక గురువారం ఎంపిపి దొడ్డే మమత, జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్, ఆర్‌బిఎస్ పార్టీ జిల్లా సభ్యులు కనపర్తి లింగారావు, గ్రామ సర్పంచ్ కనపర్తి వంశీధర్ రావు, పిఎసిఎస్ డైరెక్టర్ గుజ్జ రాజశేఖర్ రావు, పొనగంటి రాజేశ్వర్ రావు ల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షులుగా గుజ్జ ఉపేందర్ రావు, రైతు కమిటీ అధ్యక్షులుగా సయ్యం శివ కుమార్, బిసి సెల్ అధ్యక్షులుగా నీల నాగరాజు, ఎస్సి సెల్ అధ్యక్షులుగా మొలుగూరి కుమారస్వామి, యూత్ అధ్యక్షులుగా గుజ్జ దిలీప్ రావు, మహిళా అధ్యక్షురాలుగా పూదరి స్రవంతి, విద్యార్థి కమిటీ అధ్యక్షులుగా లింగంపల్లి హరీష్ రావు, సోషల్ మీడియా అధ్యక్షులుగా నాయినేని కొండాల్ రావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికయిన అధ్యక్షులు కమిటి సభ్యులు మాట్లాడుతూ.... పార్టీ అభివృద్ధి కోసం కొరకు నిరంతరం పాటు పడుతామని తెలిపారు.

## పూర్తిస్థాయి ఆస్పత్రిగా మార్చాలని జిల్లా వైద్యాధికారికి వినతి పత్రం అందజేత

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పూర్తిస్థాయి ఆసుపత్రిగా మార్చాలని గురు వారం పెద్దపల్లి జిల్లా వైద్యాధి కారి ప్రమోద్ కుమార్‌కు బోయ వాల్మీకి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గుడుగుల మహేందర్ వినతి పత్రం అందజేశారు. 12 గ్రామాల ప్రజలు వైద్యం కోసం కరీంనగర్ ఆసుపత్రికి పోవడానికి ఇబ్బందులు పడుతున్నారని ఎలిగేడు ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు కల్పిస్తూ 24 గంటల వైద్య సదుపాయాలు కల్పించాలని వినతి పత్రంలో కోరారు.

## రేషన్ బియ్యం పట్టుకున్న గ్రామస్థులు

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

మండలంలోని గంగారం గ్రామ పరిధిలోని ఉషన్నపల్లె గ్రామం నుంచి నిమ్మనపల్లికి చెందిన వ్యక్తి గురువారం ఆటోలో రేషన్‌బియ్యం తరలిస్తుండగా పట్టుకున్నట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ గ్రామంలో ఇంటింటికి తిరిగి రేషన్ బియ్యం కొని ఆటోలో సుమారు 5 క్వింటాళ్ల బియ్యం తరలిస్తుండగా సంబంధిత అధికారులు సమాచారం ఇచ్చినట్లు గ్రామస్థులు తెలిపారు.



## బిసిలను మోసం చేసింది బిజెపి, కాంగ్రెస్ పార్టీలే

-- టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్

జమ్మికుంట, ప్రభాత వార్త:



బిసిలకు రిజర్వేషన్లు ఉండొద్దని చెప్పి బిసిలను మోసం చేసిన పార్టీలే కాంగ్రెస్, బిజెపి పార్టీలని రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్‌అన్నారు. భారతీయ జనతా పార్టీ బిసి డిక్లరేషన్ ను ప్రకటించిన నేపథ్యంలో తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, బిఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ తీవ్రంగా మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... హైదరాబాద్‌లో బిజెపి బిసి డిక్లరేషన్ పేరు మీద మరోకసారి బిసిలను దగా చేసిందన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి బిసిలను మోసం చేస్తున్నది బిజెపి పార్టీ అని అన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత బిసిలకు ఎక్కడ రిజర్వేషన్ లేదని, ఏ ప్రభుత్వాలు గుర్తించలేదని బిసి అని చెప్పుకునే నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయ్యి తొమ్మిది సంవత్సరాలు గడిచినా కూడా ఇంత వరకు మంత్రిత్వ శాఖ ఏర్పాటు చెయ్యని అసమర్ధ పార్టీ ఈ బిజెపి పార్టీ అని అన్నారు. విపి సింగ్ ప్రధానమంత్రి అయిన తర్వాత మండల కమిషన్ నివేదిక అమలు చేయాలంటే ఓర్వలేక అయోధ్య ఉద్యమాలు లేపిందే ఈ బట్టేబాజ్ బిజెపి పార్టీలే అని అన్నారు. బిసిలకు రిజర్వేషన్లు ఉండొద్దని విపి సింగ్ ప్రభుత్వాన్ని పడగొట్టి మన బిసిల గొంతు కోసినటువంటి పార్టీలు బిజెపి, కాంగ్రెస్ పార్టీలని మండిపడ్డారు.

## గ్రామీణ అభివృద్ధి శాఖ జాయింట్ డైరెక్టర్ ఆకస్మిక పర్యటన

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండలం ధూళికట్ట,లాలపల్లి,ఎలిగేడు,సుల్తాన్‌పూర్,జూలపల్లి మండలంలోని గ్రామపంచాయతీల ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాల అమలు తీరుపై గురువారం గ్రామీణాభివృద్ధి శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామాల్లో ఇండ్ల వివరాలు గ్రామపంచాయతీ ప్రొఫైల్ ద్వారా వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇంటిలో శక్తి ట్యాంక్ ఉండేలా అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో మరుగుదొడ్లను ప్రతి ఇంటికి కట్టుకునేలా ప్రోత్సహించి లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. గ్రామాల్లో స్మశానవాటికలు కాంపౌండ్ కాంపోజిట్ షెడ్లను పరిశీలించారు. వీరి వెంట ఎంపీడీవో శ్రీనివాసమూర్తి, ఎంపిఓ అనిల్‌రెడ్డి,సర్పంచులు గొల్లె కావేరి,కె.వెంకటేశ్వర్‌రావు, సింగిరెడ్డి ఎల్లవ్వా,బూర్ల సింధుజ,ఏపీవో సదానందములతో పాటు పలువురు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాల నివారణ పై ప్రత్యేక నిఘా



**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :** పోలీసు శాఖ మరియు వ్యవసాయ శాఖ అధికారులతో జిల్లా పోలీస్ కార్యాలయం నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో వానాకాలం సీజన్లో రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడమే లక్ష్యంగా నకిలీ విత్తనాలు నివారణ అంశంపై సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పి మాట్లాడుతూ నకిలీ విత్తనాలు సరఫరా జరిగి రైతులు నష్టపోక ముందే అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని దీని కోసం జిల్లాలోని ప్రతీ సబ్ డివిజన్, సర్కిల్, మండల స్థాయిలో పోలీస్ మరియు వ్యవసాయ శాఖ అధికారుల సమన్వయంతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని వీరు 24 గంటలు అందుబాటులో ఉంటూ నకిలీ విత్తనాలు సరఫరా చేసే వారిపట్ల నిఘాపెడుతూ కేసులు నమోదు చేయబడతాయని అన్నారు. డీలర్లు తాము అమ్ముతున్న విత్తనాల షాప్‌లలో స్టాక్ రిజిష్టర్లు, బిల్ రిజిస్టర్స్ సక్రమంగా నిర్వహించేలా చెక్ చేయాలని, విడి విత్తనాలు అమ్మకుండా చర్యలు తీసుకోవాలని, విత్తనాల ప్యాకెట్లు పైన లేబుల్ పరిశీలించి గడువు దాటినా విత్తనాలను అమ్మకుండా,గుర్తింపు పొందిన కంపెనీ విత్తనాలను అమ్మేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నకిలీ విత్తనాల పైన రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని గతంలో నకిలీ విత్తనాల కేసుల్లో సంబంధం ఉన్న వారిపై నిఘా ఉంచాలని అన్నారు. ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మే వారిపైన పిడి యాక్ట్ కేసులు నమోదు చేయబడుతాయని తెలిపారు. రైతులు విత్తనాలు కొనే ముందు నాణ్యమైన విత్తనాలు మాత్రమే కొనాలని నకిలీ విత్తనాలు కొని మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో అడీషనల్ ఎస్పి కెఆర్‌కె ప్రసాద్‌రావు, డిఎస్‌పిలు, సిఐలు, ఎస్‌ఐలు, వ్యవసాయ శాఖ అధికారి యంఎస్‌ఏజి వై. సుచరిత, ఏడిఏల హుస్సేన్ బాబు, ఏఓ కీర్తి అన్ని మండలాల వ్యవసాయ అధికారులు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

**జిల్లా పోలీస్ అధికారులు మరియు వ్యవసాయ శాఖ అధికారుల సమన్వయంతో వీడియోకాన్ఫరెన్స్**

**జిల్లా ఎస్పి కె. అపూర్వరావు ఐపిఎస్**

**జిల్లా పోలీస్ అధికారులు మరియు వ్యవసాయ శాఖ అధికారుల సమన్వయంతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు**

**రైతులు నకిలీ విత్తనాలు కొని మోసపోవద్దని సూచన**



# సారాను పూర్తిస్థాయిలో అరికట్టాలి

- నియోజకవర్గపరిధిలోని ఎస్ఐలతో సమావేశం
- బెల్లం, పట్టిక వినియోగదారులను పట్టుకొని బైండోవర్ చేయాలి
- డిఎస్‌పి వెంకటేశ్వరరెడ్డి



**హుజూర్‌నగర్‌టౌన్ మే 18 ప్రభాతవార్త :** నాటుసారా తయారు చేస్తూ ప్రజల ఆరోగ్యం పాడు చేయడంతోపాటు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న సారా తయారీదారులను పట్టుకొని బైండోవర్ చేసి హుజూర్‌నగర్ నియోజకవర్గంలో సారాను పూర్తిస్థాయిలో అరికట్టాలని కోదాడ డిఎస్‌పి వెంకటేశ్వరరెడ్డి ఆదేశించారు. గురువారం హుజూర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో కోదాడ డిఎస్‌పి వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో హుజూర్‌నగర్ నియోజకవర్గపరిధిలోని హుజూర్‌నగర్, నేరేడుచర్ల, గరిడేపల్లి, పాలకవీడు, మఠంపల్లి, మేళ్ళచెరువు, చింతలపాలెం మండలాలకు చెందిన ఎస్‌ఐలతోపాటు హుజూర్‌నగర్ ఎక్సైజ్ సిఐ, ఎస్‌ఐలతో ఎక్సైజ్ క్రైమ్ కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ స్టేషన్లవారీగా సారా తయారీదారులను, రవాణాదారులను, ముఖ్యంగా బెల్లం, పట్టిక సప్లయ్‌దారులను గుర్తించి వారిని తక్షణమే బైండోవర్ చేయించాలని, ఇకనుండి వారిపై నిఘా ఉంచి ఎక్సైజ్‌శాఖతో కలిసి జాయింట్‌గా దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా అన్ని స్టేషన్ల పరిధిలో సారాతయారీకి బెల్లం, పటిక సరఫరా చేసే వ్యక్తులు, కిరాణషాప్ యజమానులు ఎవరిని కూడా అమ్మకూడదని హెచ్చరించారు. ఉద్దేశ్యపూర్వకంగా నల్లబెల్లం, పట్టిక సప్లయ్ చేసేవారి పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. ఎక్సైజ్‌శాఖకు సారా నిర్మూలనలో పోలీస్‌శాఖ నుండి పూర్తి సహకారం అందించాలని, సారా, బెల్లం వ్యాపారులమీద పిడియాక్ట్ కేసులు నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ రామలింగారెడ్డి, ఎక్సైజ్ సిఐ నాగార్జునరెడ్డి, పట్టణ ఎస్ఐ కట్టా వెంకటరెడ్డి, ఎక్సైజ్ ఎస్ఐ, అన్ని మండలాల ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

# సియం కప్ జిల్లా స్థాయి పోటీల విజయవంతంకు అన్ని ఏర్పాట్లు చేయాలి : ఖుష్బూ గుప్తా



**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :** ఈనెల 22 నుండి 24 వరకు నిర్వహించనున్న సియం కప్ జిల్లా స్థాయి పోటీలను విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ ఖుష్బూ గుప్తా తెలిపారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ తన చాంబర్‌లో జిల్లా కమిటి సభ్యులైన అధికారులతో సియం కప్ పోటీల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మట్లాడుతూ ఈనెల 15 నుండి 17 వరకు మండల స్థాయిలో నిర్వహించే అథ్లెటిక్స్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పురుషులు, మహిళలకు నిర్వహించిన పోటీల్లో, ఫుట్‌బాల్ [illegible] నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని అదే విధంగా బ్యాడ్మింటన్, బాస్కెట్ బాల్, హ్యాండ్ బాల్, స్విమ్మింగ్ పురుషులు, మహిళలకు, బాక్సింగ్, రెజ్లింగ్ పురుషులకు జిల్లా స్థాయి పోటీలు నల్లగొండ మేకల అభినవ్ స్టేడియం, ఇండోర్ స్టేడియంలో నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. క్రీడా పోటీలలో జరిగే చోట గ్రౌండ్ లెవెలింగ్, పారిశుధ్యం, త్రాగు, నీరు, వేదిక, సౌండ్, టాయిలెట్‌లు టెంట్ ప్రోటోకాల్ ఇతర ఏర్పాట్లు మున్సిపల్ కమీషనర్ చేయాలని ఆదేశించారు. క్రీడాకారులకు వసతి హాస్టల్స్ బస చేయుటకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారినికి ఆదేశించారు. క్రీడా పోటీలు జరిగే చోట 108 వాహనం, ఓఆర్ఎస్ ప్యాకెట్, వైద్య సిబ్బందిని ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. క్రీడా పోటీల నిర్వహణకు ముందుకు వచ్చే స్పాన్సర్స్‌ను గుర్తించి నిధులు అవసరమైన వేరకు జిల్లా కమిటి చైర్మన్ అనుమతితో ఖర్చు చేయాలని అన్నారు. క్రీడాకారులకు సర్టిఫికేట్స్‌లు ప్రింట్ చేయాలని ప్రోటోకాల్ ప్రకారం అతిథులను ఆహ్వానించాలని అన్నారు. ఎండల తీవ్రత దృష్ట్యా ఉదయం, సాయంత్రం మాత్రమే నిర్వహించాలని వేసవి తీవ్రత అధికంగా ఉన్నందున ఉదయం 10గంటలలోపు సాయంత్రం 4గంటల తరువాత మాత్రమే నిర్వహించాలని సూచించారు. క్రీడా పోటీలకు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని అధనపు ఎస్పిని ఆదేశించారు. ఈ సమావేశంలో అధనపు ఎస్పి కెఆర్‌కె ప్రసాద్‌రావు, జెడ్‌పి సీఈఓ ప్రేమ్‌కరణ్ రెడ్డి, డిఈఓ భిక్షపతి, గృహ నిర్మాణ పి.డి. రాజ్‌కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కొండల్‌రావు, పరిశ్రమల శాఖ ఏడి గణేష్, డిపిఆర్ఓ శ్రీనివాస్,జిల్లా యువజన క్రీడల అధికారి మక్బూల్ అహ్మద్, అసిస్టెంట్ కమీషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:** గురువారం యాదగిరిగుట్ట మండల పరిధిలోని మాసాయిపేట, గౌరయిపల్లి గ్రామాల్లోని వరి ధాన్యం సేకరణ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ధాన్యం మిల్లులకు పంపుటకు ముందు నిర్ణీత శాతం తేమ ఉండేవిధంగా తగు చర్యలు తీసుకోవాలని, ధాన్యం తూకం వేసి మిల్లులకు పంపిన వెంటనే ఆ రైతుల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్లైన్‌లో నమోదు చేయాలని, తద్వారా రైతులకు త్వరగా వారి ఖాతాలకు డబ్బులు జమ అయ్యే విధంగా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎప్పటికప్పుడు గన్నీ బ్యాగులు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు. అనంతరం గౌరాయిపల్లిలోని కంటివెలుగు క్యాంపును సందర్శించి క్యాంపులో జరుగుతున్న తీరును పరిశీలించి ఇప్పటివరకు కంటి పరీక్షలు జరిగిన వారి సంఖ్య జరగ వలసిన వివరములు, అందజేస్తున్న కళ్లజోళ్లు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాసాయిపేట నర్సరీని సందర్శించారు. నర్సరీ నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఎడిఓ నాగిరెడ్డి, ఎంపీడీఓ ప్రభాకర్‌రెడ్డి, మెడికల్ ఆఫీసర్ వంశీకృష్ణ, పీఏసీఎస్ అధికార, ఐకేపీ అధికారులు, సంబంధిత పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

